Published from Tirupathi

PRGI NO:APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





తిరుపతి | సంపుటి:01 | సంచిక:29 | ఆదివారం | అక్టోబరు 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Tirupathi | Vol.No.01 | Issue No.29 | Sunday | 05 October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana



# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్



పరదాలు కట్టుకుని రాలేదు... దర్జాగా ఆటోలో వచ్చాం

- డ్రైవర్ల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ప్రభుత్వం చేసే మంచి పనిని డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి



## ‘ఆటో డ్రైవర్ల సేవలో’ పథకం ప్రారంభం.. డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.15,000 జమ



- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి
- దుష్టులు మళ్లీ రాకూడదు... అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 'ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.463 కోట్ల జమ
- క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం
- వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు.

మిగతా 2లో





## మహిళలు నిలదొక్కుకునేందుకు అండగా ఉంటాం

స్వర్ణలత అనే మహిళ ఆటోలో ప్రయాణించిన లోకేష్
మహిళల సమస్యలపై చొరవ చూపుతున్న లోకేష్ కు కృతజ్ఞతలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
విజయవాడలో ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సుమారు 11.5 కి.మీ.లు ఆటోలో ప్రయాణించారు. ఉండవల్లి నివాసం నుంచి ప్రకాశం బ్యారేజి, విఎంసి ఆఫీసు, కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, సీతంపేట గేటు, సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్టు సెంటర్ మీదుగా మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత అనే మహిళకు చెందిన ఆటోలో ప్రయాణించిన లోకేష్... ఆమెతో ముచ్చటిస్తూ కుటుంబ నేపథ్యం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలను వాకబు చేశారు.

మిగతా 2లో



2లో

## అభిమాని పెళ్లికి మంత్రి నారా లోకేశ్

- ఆశ్చర్యపోయిన వధువు కుటుంబసభ్యులు



## ఏ రాష్ట్రంలో అమలు జరగని రీతిలో రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు

ఏలూరులో ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్...

లోపలి పేజీలో



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
ఆటో డ్రైవర్లకు ఆర్థిక లబ్ధి చేకూరడం కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరుగుతున్న ఈ 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉన్నా ఆటో డ్రైవర్లకు చిన్నపాటి ఊరట కల్పించటమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. గ్రీన్ టాక్స్ భారం తగ్గించేందుకు మంత్రివర్గంలో సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి మరీ తగ్గించారని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్ల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు.

మిగతా 2లో

# సమర్థ నాయకత్వం ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షం: పవన్ కల్యాణ్

-ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



## నితీశ్ సర్కార్ భేష్!

-నితీశ్ సర్కార్‌పై మోదీ ప్రశంసలు
- 'జన నాయక్' గౌరవాన్ని కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు
-దేశ యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, యాంట్రప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించి 62 వేల కోట్ల విలువైన పథకాలను ప్రారంభించిన ప్రధాని మోదీ

బిహార్ : ఆర్‌జేడీ పాలనలో బిహార్ విద్యాపరంగా వెనుకబడిందని, అందుకే వలసలు పెరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపిం చారు. ఇలాంటి దుర్భర పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్ పురోగతి మార్గం పట్టించిందని ప్రశంసలు కురిపించారు. శనివారం బిహార్‌లో యువత కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రారంభించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు."రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరచుగా జన్ నాయక్ అని ప్రశంసిస్తారు. వాస్తవానికి ఇది ఓబీసీ నాయకుడైన బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు సంబంధించిన గౌరవనీయ పదం. దాన్ని ఇప్పుడు కొందరు దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు.

మిగతా 2లో

# ఇది డ్రైవర్ల సేవ కాదు... డ్రైవర్లకు దగా



- లారీ, టిప్పర్ డ్రైవర్లకు కూటమి సర్కార్ మొండిచేయి- ఆనాడు 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారన్న నారా లోకేష్- నేడు కేవలం 2.90 లక్షల మందికే సాయంను ఎలా పరిమితం చేశారు?- డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు ఏమయ్యింది?- వాహన కొనుగోలు రుణాలకు 5 శాతానికి పైబడిన వడ్డీ సబ్సిడీ ఏదీ?- చలానాల భారం తగ్గిస్తానన్న హామీ ఎందుకు నిలబెట్టుకోలేదు?- కూటమి మేనిఫేస్టోలో చెప్పిన హామీల అమలు ఏదీ? మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

రాష్ట్రంలో ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, వారికి నేడు పండుగ కాదు.. దండుగ రోజుగా గుర్తుండేలా చేశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. మచిలీపట్నం క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ."..  కూటమి పార్టీలు ఎన్నికల ముందు డ్రైవర్ల కోసం మేనిఫేస్టోలో ప్రకటించిన దానికి, నేడు చేస్తున్న దానికి ఏమాత్రమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అర్హులైన లక్షలాది మంది ఆటోడ్రైవర్లు, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఈ ప్రభుత్వం వంచన మిగిల్చిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో అయిదేళ్ళపాటు మేనిఫేస్టోలో చెప్పినట్లుగా వాహనమిత్ర ద్వారా అర్హులైన ప్రతి ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సీఎంగా వైయస్ జగన్ అండగా నిలిచారని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని దుస్థితిలోనూ, తమ గొప్పతనంను సిగ్గులేకుండా చంద్రబాబు చాటుకుంటున్నారని దుయ్యబట్టారు.చంద్రబాబు, పవన్, లోకేష్‌లు మూడు ఖాకీచొక్కాలు వేసి ఆటో డ్రైవర్ల సేవలో అనే పేరుతో ఈ రోజు ఓ భారీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీలో ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి స్త్రీకి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటూ ఎన్నికలకు ముందు ఇదే కూటమి పార్టీలు ప్రచారం చేశాయి. మహిళలు స్వేచ్ఛగా ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చంటూ సాక్షాత్తు చంద్రబాబు ఊదరగొట్టారు. ఎన్నికలు అయిపోయి ఏడాదైనా, కూటమి అధికారంలోకి వచ్చినా కూడా ఉచిత బస్సు ఊసే ఎత్తలేదు. దీనిపై వైయస్ఆర్‌సీపీ పలుసార్లు కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. రాష్ట్రంలోని మహిళాలోకం నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో చివరికి రెండు నెలల కిందట ఉచిత బస్సు ప్రయాణానికి అనేక ఆంక్షలతో అనుమతులు ఇచ్చారు. బస్సుల సంఖ్య, సర్వీసుల సంఖ్య తగ్గించేసి, లాంగ్ రూట్‌లో ఎక్కువగా తిరిగే బస్సులను కేటగిరిలోంచి తీసేసి, పరిమితంగా మాత్రమే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతులు ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోడ్రైవర్లు బేరాలు లేక ఆందోళనకు దిగారు. ప్రభుత్వం తమ పొట్టకొట్టిందంటూ నిరసన కార్యక్ర మాలు చేశారు. వారి ఆందోళనను చూసి కంగారు పడ్డ కూటమి సర్కార్ ఈ రోజు 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్రంలో 2,90, 669 మంది ఆటోడ్రైవర్లకు రూ.436 కోట్లు డబ్బులు వేశామని, ఇటువంటి కార్యక్రమం ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని, తానే ఈ సాయాన్ని తొలి సారిగా అందచేస్తున్నట్లుగా చంద్రబాబు ప్రకటించుకున్నారు. చంద్రబాబు చెప్పుకుంటున్న గొప్ప లను చూసి ఆటోడ్రైవర్లే అవాక్కయ్యారు.

మిగతా 2లో

## బీహార్‌లో ఈసీ పర్యటన



పాట్నా: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులు రెండు రోజులు బీహార్‌లో పర్యటిస్తారు. ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు రెండ్రోజుల పాటు పాట్నాలో పర్యటిస్తున్నారు. ఈరోజు బీహార్‌లో గుర్తింపు పొందిన పలు జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. సమావేశానికి ప్రతి రాజకీయ పార్టీ నుంచి ముగ్గురు ప్రతినిధుల బృందాన్ని ఆహ్వానించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను, ఇతర సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం స్వీకరించనుంది.

# సంపాదకీయం

## ఏదొచ్చినా...తెలంగాణ కాంగ్రెస్‌కు పెద్ద పరీక్షేనా!



చిన్న ఎన్నికల నుంచి పెద్ద ఎన్నికల వరకు.. చిన్న స్థాయి పదవుల నుంచి పెద్ద పదవుల దాకా ఏది వచ్చినా.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పరీక్షగా మారుతు న్నాయా? లెక్కకు మిక్కిలి నాయకులు ఉండడంతో ఎవరికి ఎలాంటి పదవి ఇస్తే.. ఇతరులు హర్ట్ అవుతారన్న వాదన వినిపిస్తోందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దీంతో తెలంగాణ కాంగ్రెస్‌కు.. ఏది వచ్చినా.. పెద్ద పరీక్షగా మారిందని అంటున్నారు. తాజాగా వచ్చిన స్థానిక ఎన్నికలు కూడా దీనికి అద్దం పడుతున్నాయని చెబుతున్నారు. వాస్తవానికి ఈ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల ఆఖరు లో కీలకమైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ కూడా రానుంది.

వాస్తవానికి ఈ రెండు ఎన్నికలు కూడా .. ప్రభుత్వంపై ప్రభావం చూపించేవి కాదు. నాయకులు ఆగ్రహించినా.. ఇప్పట్లో రేవంత్ రెడ్డి సర్కారుకు వచ్చిన ఇబ్బంది కూడా లేదు. కానీ.. అంతర్గత కుమ్ములాటలు, సర్కారుపై వ్యతిరేకతను పెంచేం దుకు ఇవి దోహద పడనున్నాయి. దీంతో కాంగ్రెస్‌లో అంతర్మథనం ప్రారంభమైంది. అందుకే.. స్థానికం నుంచిజూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక వరకు.. అన్ని విషయాలను నిశితంగా గమని స్తున్నారు. ఈ క్రమం లోనే పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. రంగంలోకి దిగిపోయారు.

తాజాగా ఆమె.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకులతో చర్చిస్తున్నారు. ఎవరెవరికి స్థానికంగా జరిగే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి? ఎవరిని బుజ్జగించాలి? అనే విషయాలపై దృష్టి పెట్టారు. వాస్తవానికి మంత్రి వర్గ విస్తరణ సమయంలోనూ.. ఆమె వచ్చి.. పరిశీలించారు. వరుసగా భేటీలు నిర్వహిం చారు.చివరకు ఎవరికి ఇవ్వాలని అనుకున్నారో.. వారికే పదవులు ఇచ్చారు. ఇప్పుడు కూడా అదే జరుగుతుం దని స్థానిక నాయకులు భావిస్తున్నారు. కానీ.. అంతర్గత కుమ్ములాటలను తగ్గించాలన్న ధ్యేయం ఒక్కటే కనిపిస్తోంది. అందుకే.. ఇంత చిన్న విషయాన్ని కూడా.. పెద్దదిగా భావిస్తున్నారన్న వాదన వినిపిస్తుం డడం గమనార్హం. మరోవైపు.. పార్టీ పరంగా బలంగానే ఉన్నా.. ఏ చిన్న తేడా వచ్చినా.. ఈ బలం, బలగానికి ప్రమాదం ఉందని అంచనా వేసుకుం టున్నారు. అందుకే.. ఏది వచ్చినా.. కాంగ్రెస్‌లో దిద్దుబాట్ల కోసం.. అధిష్టానం పెద్దగానే కసరత్తు చేస్తోంది. చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్

మొదటిపేజీ తరువాయి

సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్య మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ...” కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఉబర్, ర్యాపిడో వంటి యాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్ లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి... ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం.”అని సీఎం చెప్పారు.

### గుంతలు పూడ్చాం... ఆటో రిపేర్ల ఖర్చు తగ్గించాం

“గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్లు ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు. అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.” అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండి “ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం.

మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది.” అని సీఎం వివరించారు.దసరా, దీపావళి పండుగలే స్ఫూర్తి“దుష్టశక్తులను అంతం చేసినందుకు దసరా, దీపావళి పండుగలు జరుపుకుంటాం. ఈ పండుగలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సంస్కృతి లో భాగమైన పండుగల్ని ఉత్సాహంతో చేసుకోవాలి. ఆ పండుగల సారాంశాన్ని గ్రహించాలి. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈ పండుగలు నేర్పించే పాఠాలను అర్థం చేసుకో వాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపో యింది. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయాందోళనలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశ క్తులు రాకుండా, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి.

మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. గుజరాత్ లో 25ఏళ్లుగా ఉన్న సుస్థిర పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేంద్రంలో 15ఏళ్లుగా ఎన్డీఏ ఉన్నందునే ప్రజల కష్టాలు తీరాయి. వైకుంఠ పాళీ వల్ల రాష్ట్రానికి ఇబ్బందులేఅందుకే అలాం టి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి. 16 నెలల కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంపద సృష్టించి పేదలకు పంచుతూ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గతంలో మాదిరిగా పరదాలు కట్టుకుని రాలేదు... ఆటోలో దర్జాగా వచ్చాం. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి.” అని ముఖ్యమంత్రి చెప్పారు. కష్ట, సుఖాలు తెలుసుకుంటూ ఆటోలో ప్రయాణం...సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి సభా ప్రాం గణం వరకు ఆటోలో ప్రయాణించారు. సుమా రు 14 కిలోమీటర్ల దూరం సీఎం ఆటోలో ప్రయాణించారు. ముఖ్యమంత్రితో పాటు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకు న్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ఆటోల్లో ప్రయాణించారు. వారి కుటుంబ స్థితిగతులను నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నామని సీఎం అడిగిన ఓ ప్రశ్నకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ సమాధానమిచ్చారు. ఆటో ద్వారా ప్రజలను, ప్రయాణికుల్ని గమ్య స్థానాలకు చేరుస్తూ చేస్తున్న సేవ అభినందనీయమని సీఎం బదులిచ్చారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని సీఎం హామీ ఇచ్చారు. తల్లికి వందనం, దీపం-2.0 వంటి పథకాలు అందాయా..., రేషన్ ద్వారా బియ్యం తీసుకుంటున్నారా అని చంద్రబాబు అడిగి తెలు సు కున్నారు.

అలాగే పిల్లలను చక్కగా చదివించుకోవాలని... పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా చూడాలని ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ దంపతులకు సీఎం సూచించారు. ఆటోల్లో వెళ్తున్న చంద్రబాబును, ఇతర నేతలను చూసి ప్రజలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు కదిలారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ మీదుగా సీఎం సహా ఇతర నేతలు ఆటోల్లో ప్రయాణించారు. ఆటోల్లో సభా ప్రాంగణానికి చేరుకోగానే ప్రయాణానికి సంబంధించిన డబ్బులను ఆటో డ్రైవర్లకు చంద్రబాబు, ఇతర నేతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, రవాణ శాఖ ఉన్నతాధికారులు సహా స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు



# అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

తాము విజయవాడ ఆటోనగర్ లో నివాసం ఉంటున్నామని, మహిళను అయినప్పటికీ తన భర్త నమ్మకంతో తనను ఈ వృత్తిలో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. 2014లో నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శిక్షణ పొందానని, బాబు గారి చేతులమీదుగానే షి ఆటోలను మాకు అందజేశారని ఆమె తెలిపింది. తమ కుమార్తె సిఏ చదువుతోందని, కుమారుడు ఆర్మీలో చేరాలని ఆసక్తిగా కనబరుస్తున్నాడని చెప్పింది. ప్రస్తుతం పెట్రోలు ఖర్చులు పోను నెలకు పదివేల వరకు సంపాదిస్తున్నానని తెలిపింది. ఎక్కువగా తమ ఆటోలో మహిళలే ప్రయాణిస్తుంటారని చెప్పింది. మహిళల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో మీరు చూపుతున్న చొరవకు హ్యాట్సాఫ్ అని లోకేష్ కు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు అందజేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. భార్యాభర్తలిద్దరూ చెరొక పని చేసుకుంటే కుటుంబాన్ని సాఫీగా నడపవచ్చని చెప్పిన మంత్రి లోకేష్.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## సమర్థ నాయకత్వం ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షం: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పెట్టిన ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇబ్బందులను ఆటో డ్రైవర్లు మా దృష్టికి తీసుకొచ్చారని ప్రస్థావించారు. కూటమి ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టామని తెలిపారు. సమర్థ నాయకత్వం, ప్రణాళికాబద్ధ పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందని పవన్ వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రూ.436 కోట్ల భారాన్ని ప్రభుత్వం ఆనందంగా మోస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలు విని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## అభిమాని పెళ్లికి మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

తన పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన మంత్రి నారా లోకేశ్ శనివారం అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షం కావడంతో ఆ అభిమాని నోట మాటరాలేదు.వివరాల్లోకి వెళితే... యువగళం పాదయాత్రలో భాగంగా 2023 ఆగస్టు 20వతేదీన నారా లోకేశ్ విజయవాడ నగరంలో నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆరోజు విజయవాడలో లోకేశ్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటి రోజు (21-8-2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ (భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువగళం యాత్ర ద్వారా లోకేశ్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేశ్ కు ఆహ్వానపత్రిక పంపించింది. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కల్యాణ మండపం లో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేశ్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేశ్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు.

# నితీశ్ సర్కార్ భేష్!

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రయత్నాల పట్ల బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు ఎవరూ జన్ నాయక్ అనే బిరుదు ఇవ్వ లేదు. కానీ అది ఆయన పట్ల ప్రజల ప్రేమకు ప్రతి బిం బం అని మోదీ వ్యాఖ్యానించారు. దివంగత నేత కర్పూరి ఠాకూర్‌కు గతేడాది మోదీ సర్కార్ భారత రత్న పురస్కారం ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ నితీశ్ సర్కార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కొత్త నిర్ణయాలు తీసుకుందని, గత 20 ఏళ్లతో పోల్చితే, వచ్చే ఐదేళ్లలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యలను రెట్టింపు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. బిహార్ యువతకు స్వరాష్ట్రంలోనే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నితీశ్ సర్కార్ ఆలోచన చేస్తోందన్నారు.20-25 ఏళ్ల క్రితం బిహార్ విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం గురించి ప్రస్తుత యువతకు తెలియకపోవచ్చని, ఆర్‌జేడీ లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పిం చారు. ఆర్‌జేడీ పాలనలో పాఠశాలలు మూతపడి ఉండేవని, ఉపాధ్యాయ నియామకాలు కూడా తక్కువగా జరిగేవని, అందుకే విద్యార్థులు రాష్ట్రం వదిలి ఇతర నగరాలకు వెళ్లాల్సి వచ్చేందని మోదీ అన్నారు. వేర్లు కుళ్లిపోతున్న చెట్టును పునరుద్ధరించడం చాలా కష్టమని, అయితే ఎన్‌డీఏ సర్కార్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించడానికి కృషి చేస్తోందన్నారు. దేశంలో యువతకు సంబం ధిం చిన పలు పథకాలకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూ ర్‌షిప్‌కు సంబంధించి రూ.62వేల కోట్ల విలువైన పథకాలను దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రారంభించారు. దేశంలో ఐటీఐల ఆధునికీకరణకు సంబంధించి 'పీఎం-సేతు' పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.60వేల కోట్లు వెచ్చించనుంది. దీనితో దేశంలోని వెయ్యి ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంక్యుబేషన్ వంటి వసతులు కల్పించనున్నారు.ప్రధాని మోదీ శనివారం 34 రాష్ట్రాలు, కేంద్రపా లిత ప్రాంతాల్లోని 400 నవోదయ విద్యాల యాలు, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ల్లో 12 వందల ఒకేషనల్ స్కిల్ ల్యాబ్‌లను ప్రారంభిం చారు. ఈ స్కిల్ ల్యాబ్‌లలో ఐటీ, ఆటోమోటివ్, వ్యవ సాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి అంశా లపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. మరోవైపు బిహార్‌కు సంబంధించిన పలు పథకాలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.1000 ఇచ్చే 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా బత్తా యోజన', 4 లక్షలు వరకూ వడ్డీలేని రుణాలు ఇచ్చే 'స్టూడెంట్ క్రెడిట్‌కార్డు' వంటి పథకాలను ఆయన స్వయంగా ప్రారంభించారు.

## ఇది డ్రైవర్ల సేవ కాదు... డ్రైవర్లకు దగా

మొదటిపేజీ తరువాయి

ఆటోస్టాండ్‌ల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు, తాను పెట్టబోయే యాప్ ద్వారా ఇంటి నుంచే బేరాలను అందుకోవచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, బేరాలు వచ్చేలా చేస్తానంటూ ఆటోడ్రైవర్లను ఊహాలోకంలో విహరింపచేశారు.అయిదేళ్ళు ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర అందించాం వైయస్ జగన్ గారు 2017లో మచిలీపట్నంకు పాదయాత్ర సందర్భంగా వచ్చినప్పుడు స్థానిక ఆటోడ్రైవర్లు ఆయనను కలిశారు. చంద్రబాబు ప్రభుత్వంలో తాము పడుతున్న కష్టాలను గురించి వివరించారు. సొంత ఆటోతో ఉపాధి పొందుతున్న తమకు ఆర్థికంగా చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి కష్టాలను విన్న వైయస్ జగన్ తరువాత ఏలూరులో జరిగిన బహిరంగసభలో సొంత ఆటోతో ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. వైయస్‌ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ఏడాది 2,36,344 మంది, రెండో ఏడాది 2,74,476 మంది, మూడో ఏడాది 2,56,646 మందికి, నాలుగో ఏడాది 2,61,516 మందికి, అయిదో ఏడాది 2,75,931 ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద ఏడాదికి రూ.10 వేలు సాయం అందించారు. మా హయాంలో ఆటోడ్రైవర్‌కు వివాహం జరిగి, ఆటోలు వారి కుటుంబసభ్యుల పేరు మీద ఉన్నా కూడా వారికి వాహనమిత్ర ఇచ్చాం. చలానా బకాయిలు ఉన్నా కూడా వారికి ఎక్కడా నిరాకరించలేదు. వైయస్‌ఆర్‌సీపీ 2019 మేనిఫేస్టోలో చాలా స్పష్టంగా సొంత ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ కాబ్ నడిపేవారికి ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, రిపేర్లు తదితర అవసరాల కోసం ఏడాదికి రూ.10 వేలు ఇస్తామని ప్రకటించాం. ఆ మేరకు మాట నిలబెట్టుకున్నాం. ఇందుకు సంబంధించి మా పార్టీ మేనిఫేస్టోను కూడా చూపిస్తున్నాం.కూటమి మేనిఫేస్టోను డ్రైవర్లకు చూపించగలరా? కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్ళలో గత ప్రభుత్వం కన్నా అదనంగా చంద్రబాబు ఇచ్చింది 15వేల మందికి మాత్రమే. ఎన్నికలకు ముందు మేనిఫేస్టోలో ఆటో డ్రైవర్లకు సాధికారిత సంస్థ ఏర్పాటు, ప్రమాదబీమా, హెల్త్ ఇన్సూరెన్స్, డ్రైవర్ల పిల్లకు విద్యారుణాలు, వాహన కొనుగోలుకు అయిదు శాతం వడ్డీ సబ్సిడీతో ప్రభుత్వపరంగా రుణాలు ఇస్తామని అన్నారు. బ్యాడ్జ్ కలిగిన ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ లైసెన్స్ కలిగిన లారీ, టిప్పర్ డ్రైవర్లు ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు. టీడీపీ మేనిఫేస్టోను కూడా ప్రజలు చూసేందుకు గానూ ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాం. లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఆ రోజు చెప్పినట్లుగా ఆ మొత్తాల ను ఇచ్చారా? చలానాలు ఉంటే ఆ ఆటోకు సంబంధించిన డ్రైవర్‌కు డబ్బులు వేయలేదు. పెళ్ళైన ఆటోడ్రైవర్ కుటుంబసభ్యుల పేరుతో ఆటో ఉన్నా డబ్బు వేసేందుకు నిరాకరించారు. ఇదేనా ఆటోడ్రైవర్లకు ఈ ప్రభుత్వం చేస్తున్న మేలు?- లోకేష్ ఆనాడు మాట్లాడినది మరిచిపోయారా? యువగళం పాదయాత్ర సందర్భంగా ఆనాడు నారా లోకేష్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో 13 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఉంటే, కేవలం పదిశాతం మందికి మాత్రమే వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం వాహనమిత్ర ఇస్తోందంటూ' ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసింది డ్రైవర్ల సేవ కాదు... డ్రైవర్లను దగా చేయడం. ఆటోడ్రైవర్లను మోసం చేసిన రోజు ఇది. సమాజంలో కడుపేదలుగా ఉండి, రెక్కలు ముక్కలు చేసుకునే వారిని మోసం చేశారు. ఆటోడ్రైవర్లకు పండుగ కాదు, దండుగ రోజు. చంద్రబాబు, పవన్, లోకేష్‌లు చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు పదిహేను లక్షల మంది వరకు ఉన్న డ్రైవర్లకు రూ.15 వేలు ఎప్పుడు వేస్తారు? ఈ రోజు ఆటోల్లో తిరిగిన చంద్రబాబు, పవన్, లోకేష్‌లు అదే ఆటోల్లో కృష్ణాజిల్లా పరిధిలోని ఏ ఊరికి వస్తారో చెప్పాలి? ఈ గోతుల రోడ్లలో వారు గమ్యం చేరేలోపు ఆసుపత్రిలో చేరక తప్పదని" పేర్ని నాని విమర్శలు గుప్పించారు

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

ఆదివారం , 5 అక్టోబర్, 2025


## అమ్మవారి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి
### - మంత్రి వంగలపూడి అనిత




ప్రజాభూమి ప్రతినిధి,విజయనగరం

శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ప్రతి భక్తుడికీ సౌకర్యవంతమైన దర్శనం లభించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శనివారం విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొని, పండగ సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, పండగ ఏర్పాట్ల గురించి మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ, పోలీస్, రెవిన్యూ, దేవస్థాన శాఖలు కలసి కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడడం, తాగునీటి సరఫరా నిరాటంకంగా కొనసాగించడం, ప్లాస్టిక్ రహిత పండగగా నిర్వహించడం వంటి అంశాలపై ఆమె దృష్టి సారించారు. పారిశుధ్య నిర్వహణ, టాయిలెట్ల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించిన మంత్రి, మహిళా భక్తులు ఎక్కువగా రానున్న నేపథ్యంలో 170 బస్సుల వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రధాన రూట్లలో బస్సుల వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. పండగ శోభను పెంచేలా విద్యుత్ అలంకరణలు, నగర అందానికి మరింత వెలుగు నింపే విధంగా ఒక వారం పాటు సుందరీకరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ దామోదర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, డి.సి.సి.బి చైర్మన్ కిమిడి నాగార్జున, తూర్పుకాపు చైర్ పర్సన్ పాలవలస యశస్వి, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం
### - రూ.436 కోట్ల రూపాయలు డ్రైవర్ల ఖాతాల్లోకి జమ
### - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ఆటో డ్రైవర్ల సేవ లో అనే కొత్త పథకానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకం రాష్ట్రంలో శనివారం ఒక పండుగ వాతావరణం లా ప్రారంభం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లు విజయవాడలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకం తీసుకుని వచ్చిందని తెలిపారు. దీని ద్వారా అర్హులైన ప్రతి డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,90,669 మంది డ్రైవర్లను ఈ పథకానికి అర్హులుగా గుర్తించిన అధికారులు వీరందరి ఖాతాల్లోకి రూ.15 వేల చొప్పున మొత్తం రూ.436 కోట్లను ప్రభుత్వం జమ చేసిందన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా 11,456 మంది లబ్ధిదారులకు గాను రూ. 17.18 కోట్ల రూపాయలు వారి అకౌంట్ల లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు నీరాజనం పలుకుతున్నారని సింగారెడ్డి జయరామి రెడ్డి తెలిపారు.

## తాత్కాలిక పనులు కాకుండా శాశ్వత పనులు చేపట్టిలి కడప రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పత్రికలకు నిన్న దినము,బద్వేలు టిడిపి యువనాయకులు రితీష్ రెడ్డి,సింగరాయపల్లె, తదితర భూమి పూజల సందర్భంగా,గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు కేవలం ఓట్ల కోసం తెలుగుగంగ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార, తిక్కమ చెరువు,తడుకు,చెరువు తదితర చెరువులకు, నాసిరకం పనులు చేసి, ప్రారంభించి,వదలి వేసినారు. తాము పూర్తిగా ఇప్పుడు కొత్త మోటర్లు,తెప్పించి,తాత్కాలిక మరమ్మతులు కూడ రాకుండ శాశ్వత పరిష్కారం చేయుచున్నాము అని పత్రికల ద్వార చూశాము. 2014నుండి2019వరకు,తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం,నందిగారి వెంకటసుబ్బా రెడ్డి మాజీ జెడ్పిటిసి, గంగసాని వెంకటరెడ్డి మాజీ ఆయకట్టు అధ్యక్షులు వీరు మీదగ్గరకు, పైన ఉన్న మూడు గ్రామ పంచాయతీలలోని చెరువుల, పరిస్థితులు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న, సాగు,త్రాగు నీటి సమస్య లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార పరిష్కరించాలని పెట్టిన ఫైల్ కార్య రూపందాల్చక 5 సంవత్సరాల కాలయాపన చేసిన సంగతి ,నాసిరకంగానైనా, తూతూమంత్రంగా నైనా,మీరు చేయలేక పోయారని ప్రజలకు తెలుసు సర్.మా వై యస్ ఆర్ సీపి నాయకులు, వై యస్ అవినాష్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,డీ సీ గోవింద రెడ్డి, సుధా మేడం దృష్టికి, తెల్లపాడు, తంబల్లపల్లె, రామాపురం, గ్రామ పంచాయతీల, ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అందరూ కలసి ,తెలుగుగంగ ఎడమ కాలువ పై భాగాన ఉన్న చెరువులలో నీరు లేక, భూగర్భ జలాలు అడుగంటి, త్రాగునీరు,సాగు నీరు లేక పై మూడు గ్రామ పంచాయతీల రైతులు దిన సరి కూలీలుగా ప్రక్క మండలాలకు,వలస పోయి దూర ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న పరిస్థితులను వివరించిగా, 2024 ఎన్నికలకు ముందే ,లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార పైచెరువులకు నీరు వదలి,జిల్లాలో వెనుకబడిన మారుమూల ప్రాంతమైన ప్రజల సమస్య పరిష్కరిస్తామని మాట ఇచ్చి,యుద్ధ ప్రాతిపదికన కడప లోకసభ సభ్యులు వై యస్ అవినాష్ రెడ్డి,నిధులతోపాటు, అధనపు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి ,చెప్పిన మాట ప్రకారం ఎన్నికలకు ముందే చెరువులకు నీరు విడుదల చేసి చూపించిన సంగతి ,అప్పటి నుండి, ఇప్పటి వరకు,త్రాగునీరు,సాగునీరు అనుభవిస్తున్న, సామాన్య ప్రజలకు,రైతులకు తెలుసు సర్ ఎవరి వలన మేలు జరిగిన విషయం ఎలక్ట్రికల్, ఐటమ్స్, వాడే విధాన లోపమో,ఉరుముల మెరుపులతో కూడిన వర్షాల వలననో మర మత్తులు,సహజమే సర్. మీ కార్యకర్తలు చెప్పిన సత్య దూరమైన విషయాలను మీరు చెప్పడం సమంజసంకాదు.సర్ మా మండలంలో ఇంకా ముదిరెడ్డి పల్లె తదితర గ్రామాల చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, నాన్యత లోపం లేకుండ, తాత్కాలిక మరమ్మతులు కూడ రాకుండ శాశ్వతముగా చేసి ప్రజల మన్నన పొందండి

## ఎన్‌టీఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు
### - సమష్టి కృషి ఫలితం ఈ స్వచ్ఛతా పురస్కారాల పట్టం
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పట్టం కడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలు-2025లో ఎన్‌టీఆర్ జిల్లాకు ఎనిమిది రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని, సమష్టి కృషి ఫలితమే ఈ స్వచ్ఛ విజయానికి కారణమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రకటించిందని.. ఇందులో ఎనిమిది రాష్ట్రస్థాయి పురస్కారాలకు జిల్లా ఎంపిక కావడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఈ నెల 6వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి విజేతలకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. 69 రాష్ట్రస్థాయి పురస్కారాల్లో ఎనిమిది పురస్కారాలు ఎన్‌టీఆర్ జిల్లాకు రావడానికి సరైన స్వచ్ఛతా ప్రణాళికల అమలు కారణమని పేర్కొన్నారు. ప్రత్యేక కేటగిరీ అవార్డులు (స్వచ్ఛ్ సర్వేక్షణ్)లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ విజేతగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ కాలనీల విభాగంలో విజయవాడలోని కేపీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛ ఆసుపత్రుల విభాగంలో విజయవాడ హెచ్‌బీ కాలనీ యూపీహెచ్‌సీ, అనిగండ్లపాడు జీఏడీ - ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఎంపికయ్యాయన్నారు. స్వచ్ఛ అంగన్వాడీలు విభాగంలో కేదారేశ్వరపేట - 3 అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ బస్ స్టేషన్ల విభాగంలో విజయవాడ బస్ స్టేషన్, స్వచ్ఛ పాఠశాలల కేటగిరీలో విజయవాడ కృష్ణలంకలోని వీఎంఆర్ఆర్ (జి) మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, స్వచ్ఛతా ఎన్‌జీవోలు కేటగిరీలో రైజ్ సంస్థ ఎంపికైనట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిగా: స్వచ్ఛాంధ్ర పురస్కారాల్లో ఎన్‌టీఆర్ జిల్లాకు జిల్లాస్థాయిలో వివిధ కేటగిరీల్లో 50 పురస్కారాలు లభించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయని.. ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపైనా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయం, మునిసిపల్ విభాగాలు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నాయని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణలోనూ ముందంజలో ఉంటున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ - రీయూజ్ - రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) వంటి విషయాల్లో విస్తృత ప్రజా భాగస్వామ్యంతో జిల్లా స్వచ్ఛమైన విజయాలు సాధిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకునేందుకు కృషిచేస్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## ఏ రాష్ట్రంలో అమలు జరగని రీతిలో రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు...

### జిల్లాలో 10 వేల655 మంది లబ్దిదారులకు రూ.16 కోట్లు పంపిణీ..
### ఏలూరులో ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్...



ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారులకు 15 వేల రూపాయల చొప్పున చెక్కును స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,(చంటి )జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదని, గత సంవత్సరం 46 వేల కోట్ల రూపాయలను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని 10 వేల655 మంది లబ్దిదారులకు రూ.16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటే, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో 10 వేల 655 మంది అర్హులుగా గుర్తించామని, వీరికి 15రూపాయలు చొప్పున 15.98 కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటే, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ 6, సూపర్ హిట్ అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థికఇబ్బందులు న్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఘనత కూటమిప్రభుత్వానిదన్నారు. ఉచిత బస్సు పథకం కారణంగా తమ జీవనభృతి పోతుందన్న ఆటో డ్రైవర్ల విజ్ఞప్తి పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని హామీ ఇవ్వకున్నా కూడా అమలు చేశారన్నారు. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు.

ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో వంటి గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏలూరు పట్టణంలో1880 మంది ఆటో డ్రైవర్లకు 2.82 కోట్ల రూపాయలు అందించారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని సభావేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓవి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నులశాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఆర్డీఓ యం.అచ్యుత అంబరీష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఉప రవాణా కమీషనర్ కరీం, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రభృతులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంఎల్ఏ బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.మంత్రి నాదెండ్ల మనోహర్,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్, వివిధ ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ దుస్తులతో ఆటోలో సభాస్థలికి వచ్చారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్‌కు సంబంధించి తాత్కాలిక భవనాలను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా బాలికల వసతి సదుపాయాల కల్పనపై దృష్టి సారించిన ఈ ఉన్నతాధికారులు, న్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న భవనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పులివెందుల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ చిన్నయ్య, పులివెందుల మున్సిపల్ కమి షనర్ రాముడు ,తొండూరు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ హరిత, పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్వహించే వాల్మీకి జయంతి వేడుకలను బహిష్కరిస్తున్నాము
### - మహర్షి వాల్మీకిబోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్

ప్రజాభూమి, ముదిగుబ్బ,



వాల్మీకి బోయ జాతి పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఎన్నికల్లో ఇచ్చిన మర్చిపోయారని వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్ అన్నారు. వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తర్వాతే మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వం నిర్వహించాలని, కాదని నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయలు బహిష్కరిస్తామన్నారు. వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ప్రకటన తెలుసుకుని సంఘం నాయకులు సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలను బహిష్కరించాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించుకున్నట్లు తెలిపారు. సంఘం నిర్ణయ ప్రకారం, ఈ సంవత్సరం మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకులే తమ గ్రామాల్లో తమ సొంత నిధులతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆత్మాభిమానంతో జరుపుకోవాలని మండల కమిటీలకు సూచించినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వాల్మీకి బోయ గిరిజనుల సంబంధించిన రిజర్వేషన్ల అంశంలో చేసిన మోసాన్ని ఎండగట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న ఇప్పటివరకు వాల్మీకి కార్పొరేషన్‌కు ఏ విధమైన నిధులు మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఎమ్మిగనూరు, ఆలూరు సభల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యపాల్ కమిషన్‌ను అమలుచేసి, వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చుతాం అని హామీ ఇచ్చి మా ఓట్లు దండుకొని పదవి చేపట్టాక మా సమస్యలను గాలికొదిలేశారన్నారు. నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి వాల్మీకుల అభ్యున్నతికి పెద్ద విజయంగా చూపించడం దారుణమన్నారు. ప్రభుత్వ చర్యల పట్ల నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి బోయలందరూ బహిష్కరించాలని, తమ గ్రామాల్లో, వీధుల్లో ఆత్మగౌరవంతో ఏకత్వంతో, భక్తితో మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకోవాలని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.

## పౌష్టికాహారంతోనే అందరికీ ఆరోగ్యం

ప్రజాభూమి, ముదిగుబ్బ,



పౌష్టికాహారం తీసుకుంటేనే చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ సూచించారు. ముదిగుబ్బ పాత ఊరిలో అంగన్వాడి కేంద్రం 3లో శనివారం గర్భవతులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. నూనె, చక్కెర, ఉప్పు అధికంగా వాడడంతో మధుమేహం, బ్లడ్ ప్రెజర్, కొలెస్ట్రాల్ పెరిగి వివిధ రకాల వ్యాధులకు గురవడం జరుగుతుందన్నారు. బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ తల్లిపాలు బిడ్డ కందినప్పుడే మాతా శిశు వులిద్దరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పౌష్టిక లోపాలు అధిగమించాలంటే ఆకుకూరలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని అప్పుడు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

## భూముల రీసర్వే పై అవగాహన, ర్యాలీ

ప్రజాభూమి, ముదిగుబ్బ




ముదిగుబ్బ మండలంలోని తిమ్మనాయిని పాలెం గ్రామంలో శనివారం భూముల రీ సర్వే పై అధికారులు ర్యాలీ నిర్వహించారు. తహశిల్దార్ నారాయణస్వామి, సీనియర్ సర్వేయర్ మురళి, మండల సర్వేయర్ సుశాంతి గ్రామంలోని వీధుల్లో ర్యాలీ చేశారు. అనంతరం రచ్చకట్టపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వ్ వల్ల చేకూరే ప్రయోజనాలు గురించి వారు వివరించారు. తరాల నుండి వంశపారంపర్యంగా ఉమ్మడిగా ఉన్న భూములను ఈ సర్వే సమయంలో రైతులు ఉమ్మడిగా ఐకమత్యంతో చూపిన గట్ల మేరకు విభజించి వాటికి ప్రత్యేకమైన ఎల్పి నంబర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

## ఘనంగా దుర్గమ్మ నిమజ్జనోత్సవం



ప్రజాభూమి బుట్టాయగూడెం.

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగియడంతో మండలంలో దుర్గమ్మ నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక త్రిశక్తి పీఠంలో గత నెల 22వ తేదీ నుండి ఘనంగా జరిపించిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల నాలుగో తేదీ శనివారం అమ్మవారి నిమజ్జనంతో ముగిసాయి. మొగల్లుకు చెందిన పెన్మెత్స బలరామకృష్ణంరాజు, జానకి దంపతుల ఆర్థిక సహాయంతో దసరా ఉత్సవాలు 11 రోజులపాటు అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. శనివారం ఉదయం కరాటం రాజగోపాల్, గీత దంపతులు అమ్మవారికి అన్నరాశిని కుంభం పోసి, హారతులు ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన వాహనం మీద గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో ఊరేగిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని, హారతులు ఇచ్చారు. గ్రామోత్సవం అనంతరం ఆలయ అర్చకుడు ఉడత ఉమామహేశ్వరరావు వేదమంత్రాలతో నందాపురం వద్ద బైనరు వాగులో భక్తుల చేతుల మీదుగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బేటా సతీష్, బేతా పద్మ, జనగం భాస్కరరావు, జనగం సర్వవేణి, జనగం రాధాకృష్ణ, నూకల కాంతినాథ్, నూకల పద్మజ్యోతి, నిమ్మల సరోజ, సంకు నాగమణి, మాటూరి శాంత కుమారి, జీడుం శ్రీదేవి, ఉప్పల నాగమణి, నూకల వీరలక్ష్మి దుర్గ, పొట్టి పోతుల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం , 5 అక్టోబర్, 2025


## 6 , 7 తేదీల్లో వట్లూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పోటీలు

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



పెదపాడు మండలం పరిధిలో గల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ అక్టోబర్ 6 ,7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సబ్బతి నరసింహమూర్తి, మండల క్రీడల కన్వీనర్ జై మల్లేశ్వరి దేవి చెప్పారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరసింహమూర్తి మాట్లాడుతూ ఈ క్రీడలు మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వట్లూరు నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.కో కో ,కబాడీ, వాలీబాల్ బ్యాట్మెంటన్, చెస్ ,యోగ అథ్లెటిక్స్ విభాగాల్లో గేమ్స్ జరుగునని తెలియజేశారు.అండర్ 14 కు 2012 జనవరి 1 తరువాత జన్మించి ఉండాలని అండర్ 17 కు జనవరి ఒకటి 2009కి తరువాత పుట్టిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలియజేశారు.ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వట్లూరు ప్రధానోపాధ్యాయిని జి.ఆదిలక్ష్మి పర్యవేక్షణలో జరుగునని తెలియజేశారు.

## రూ.5500 కోట్లు నిధులు కోసం పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడం తగదు :ఎమ్మెల్సీ గోపీ మూర్తి






ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :

ప్రజలకు కనీసం విద్య, వైద్య సౌకర్యం ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పాలకొల్లు డా అంబేద్కర్ భవనంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువులు వక్తలు అభిప్రాయపడ్డారు. పాలకొల్లు మండలంలోని దగ్గులూరులో పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం విరమించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేస్ లక్ష్మణరావు, ఎంఎల్సి బొర్రా గోపీ మూర్తి, ప్రత్యేక హెూదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే దిగుబాటి రాజగోపాల్ తో పాటు పలువురు వక్తలు మాట్లాడారు. దగ్గులూరులో మెడికల్ కాలేజీ పిపిపి పద్ధతిలో నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై పాలకొల్లు అంబేద్కర్ భవన్లో వివిధ సామాజిక వేత్తలు, బడుగు, బలహీన వర్గాల కు చెందిన నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు వలన పేద ప్రజలకు వైద్యం లభిస్తుందని అలాగే పేద ప్రజలు వైద్యులుగా మారేందుకు రిజిర్వేషన్స్ ఉపయోగపడతాయని చెప్పారు. ఇప్పటికే హాస్టల్లో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల్లో ఏడు కాలేజీలు ప్రారంభించడం సిద్ధంగా ఉన్నాయని చెప్పారు 30 నుంచి 90% నిర్మాణాలు పూర్తి అయ్యాయని వీటికి 5500 కోట్లు కావలసి ఉందని శాసనసభలో చెప్పినట్లు చెప్పారు నాలుగు లక్షల కోట్లు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి 5500 కోట్లు పేదల వైద్యం కోసం కేటాయించడం గొప్ప విషయం కాదన్నారు. సభకు జీవి వి వి జిల్లా నాయకులు అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఇంకా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జె ఎన్ వి గోపాలం దగులూరు గ్రామ సర్పంచ్ పేరయ్య, జెవివి జిల్లా అధ్యక్షులు రామలక్ష్మణ్ ఎన్జీవో కన్వీనర్ గుడాల హరిబాబు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెఫ్, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, ప్రముఖ న్యాయవాది పూరెళ్ల శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, దళిత నాయకులు కారం మునెయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి పొాగకు పూర్ణ, మంచం వెంకటేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే క్రాంతి బాబు, వ్యవసాయ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు, ఎం కె ఎం సి ఎస్ జిల్లా కన్వీనర్ జల్లి రామ్మోహన్, సంచార జాతి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏపీటీఎస్ తరఫున నేలపూడి శ్యాంబాబు, సిఐటియు నేతలు జవ్వాద్ శ్రీనివాస్ ,దేవా సుధాకర్ , బాతిరెడ్డి జార్జి లు మాట్లాడారు.

## నల్ల బంగారం గనులు తవ్వకానికి గ్రీన్ సిగ్నల్

### చింతలపూడి, లింగపాలెం చాట్రాయి మండలాల్లో బొగ్గు తవ్వకాలకు రంగం సిద్ధం అక్టోబర్ 27 టెండర్ దాఖలకు తుది గడువు





ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

ఏలూరు జిల్లా పరిధిలో గల చింతలపూడి నియోజకవర్గంలోని చింతలపూడి, లింగపాలెం మండలాలతో పాటు చాట్రాయి మండలంలోని సోమవరం గ్రామంలో బొగ్గు తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కాగా అక్టోబర్ 27 టెండర్ కు చివరి తేదీగా ప్రకటించగా నవంబర్ నెలాఖరుకు వేలం పూర్తి అవుతుందని అధికారికంగా ప్రకటన విడుదల అయింది. దీంతో ఈ ప్రాంతం ఆంధ్ర సింగరేణిగా మారనుందని తెలుస్తోంది. ఈ ప్రాంతంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభమైతే ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కలుగుతుందని దీనికి తోడు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం పెరిగి చిన్న వ్యాపారస్తులకు కూడా పుంజుకునే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో బొగ్గు నిల్వల ద్వారా 8, మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని 60 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనాలు వేశారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి మండలం రేచర్ల బొగ్గు బ్లాక్ తో పాటు దేశవ్యాప్తంగా 13 బ్లాక్లు కలిపి టెండర్ ఆహ్వానించినట్లు తెలిసింది. రేచర్ల కేంద్రీకృతంగా యర్రగుంటపల్లి, సీతానగరం, మేడిశెట్టి వారి పాలెం, లింగగూడెం, రాఘవాపురం తదితర గ్రామాల్లో బొగ్గు నిల్వలు ఉన్నట్లు నిర్ధారించారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతంలో బొగ్గు నిల్వలు గనిస్తంగా ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. చాట్రాయి మండలం సోమవరం నుండి చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం మండలాల మీదుగా నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు.. సౌత్ వెస్ట్ పినాకిల్ సంస్థ మరో సంస్థతో కలిపి చింతలపూడి ప్రాంతంలో 120 పాయింట్లు గుర్తించి ఆధునిక రిగ్గులతో డ్రిల్లింగ్ చేపట్టగా 65 వేల మీటర్ల లోతున బొగ్గు ఉన్నట్లు తేల్చారు. చాట్రాయి మండలం సోమవరం ప్రాంతంలో 2000 నుండి 3,000 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ లో బొగ్గునిక్షేపాలు మొట్టమొదటిసారిగా వెలుగులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇటీవల కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా బొగ్గునిక్షేపాలు వెలికి తీస్తే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని ప్రజలు భావిస్తున్నారు.

## ఆటో డ్రైవర్ సోదరులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పడమే "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమ లక్ష్యం.....

### అర్హత కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ సోదరునికి పథకం వర్తించేలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం.. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా.....




ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో ప్రారంభమైన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమంవిజయవాడలో జరుగుతున్న కార్యక్రమాన్ని లైవ్ ద్వారా పెదపాడు మండలం వట్లూరు డ్వాక్రా శిక్షణ కేంద్రంలో ఆటో డ్రైవర్ సోదరులతో కలిసి వీక్షించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, భారీ సంఖ్యలో పాల్గొన్న ఆటో డ్రైవర్లుసన్మత్రంపాడు సౌభాగ్య లక్ష్మి గుడి వద్ద నుంచి భారీ ఆటో ర్యాలీ చేపట్టి స్వయంగా ఆటో నడుపుతూ సభ ప్రాంగణానికి చేరుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గంలో 1846 మంది ఆటో డ్రైవర్లకు రూ.రెండు కోట్ల 76 లక్షల 90 వేల రూపాయల సొమ్మును వారి ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ " గత వైసిపి ప్రభుత్వంలో చిన్న చిన్న కారణాలతో సైతం ఆటో డ్రైవర్లపై ట్రాఫిక్ డిపార్ట్మెంట్ తో వేదింపులు ఉండేవి అని, కానీ ఇప్పుడు అలాంటి ఉద్దేశ్యపూర్వక వేధింపులు లేకుండా ఉన్నాయని, అలాగే గోతుల పడి అధ్వాన్నంగా మారిన రోడ్లను కూటమి ప్రభుత్వంలో రూ. 1400 కోట్లుతో మరమ్మత్తు చేశాం అని, దాని ద్వారా ప్రయాణాలు ఎంత మెరుగు పడ్డాయో ఆటో డ్రైవర్ సోదరులకు స్వయంగా తెలుసు అని అన్నారు.. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా తల్లికి చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే వారు అందరికీ ఇచ్చామనన్నారు.....

అయితే , మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం వల్ల గ్రామీణ స్థాయి ఆటో డ్రైవర్లు ఎవరైతే భారం పడి ఇబ్బంది పడ్డారో వారికి అండగా ఉన్నాం అని చెప్పటానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్ ప్రయాణం ఇచ్చాం తప్ప, ఆటో డ్రైవర్ల ను ఇబ్బంది పెట్టడానికి కాదు అని, ఈ అంశం ఆటో డ్రైవర్లు గుర్తించాలి అని కోరారు.. ఉచిత బస్ ప్రయాణం ఇది మీ కుటుంబానికి కూడా వర్తిస్తుంది అని గమనించాలని తెలిపారు....అదేవిధంగా దెందులూరు నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు ఎప్పుడు ఎటువంటి సమస్య ఉన్నా కూడా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి అండగా నిలుస్తానని, ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేవలం 1846 మందికి మాత్రమే కాకుండా అర్హులైన వారు ఎవరైనా ఇప్పటికీ అందుకోని వారు ఉంటే వారి వివరాలు నమోదు చేయించుకుంటే వారికి కూడా పథకం అమలు జరిగేలా తాను చర్యలు చేపడతానని పేద కార్మికులు అర్హులు ఏ పార్టీ వారైనా కూడా వారికి కూడా సహాయం అందించి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు.కార్యక్రమం జరుగుతూ ఉండగానే ఆటో డ్రైవర్లకు బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం అందిస్తున్న 15000 రూపాయలు ఏకౌంట్లో జమవడం జరగడంతో ఆటో డ్రైవర్లు అంతా కూడా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వద్దకు వచ్చి తమ ఫోన్లలో డబ్బులు జమ అయినట్లు వచ్చినటువంటి సందేశాలను తమ శరవాణిలో చూపించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, దెందులూరు నియోజకవర్గ పరిధిలోని వందలాది మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ సైతం నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్




ప్రజా భూమి (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ అన్నారు.శనివారంచింతలపూడిలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో 2.31,45000 రూపాయల చెక్కును ఆటో డ్రైవర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పది హైను రూపాయలు లబ్ది చేకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి చెందుతుందని ఎమ్మెల్యే రోషన్ అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎన్నికలలో హామీ ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్ లకు 15000 ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేసిందని ఎమ్మెల్యే రోషన్అన్నారు.మహిళలకు శ్రీ శక్తి పథకం ద్వారా లబ్ది చేకూర్చిందని అన్నారు. ప్రతి మహిళకు నెలకు ప్రతి మహిళలకు 1500 రూపాయలు ఆదా చేసుకుంటుందని, కుటుంబానికి భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే రోషన్ అన్నారు. కిసాన్ పథకం ద్వారా రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 2వేలు కూటమి ప్రభుత్వం 4 వేలు ద్వారా లబ్ది కుర్చుంది అని అన్నారు.. తల్లికి వందన పథకం ద్వారా, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థుల చదువు విషయంలో, వారి హెల్త్,విషయంలో ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ ఎక్కడ రాజపడటం లేదని, డొక్కు సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎల్ ఎ గంట మురళి,జనసేన పార్టీ కన్వీనర్ మేక ఈశ్వరయ్య,మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు,అధికారులు కూటమి నాయకులు,ఆటో డ్రైవర్లు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



అక్టోబర్ 5న జరుపుకునే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, జై భీమ్ యువసేన ఫౌండేషన్ - గుమ్ముళ్ల పేట. ఆధ్వర్యంలో విద్యతో పాటు సమాజానికి సేవ చేస్తు సమాజ సేవలో అగ్రగామిగా, మానవతా భావాలతో సేవా మార్గంలో నిరంతరం కృషి చేస్తున్న మానవతావాది జీవీఆర్ ఎస్ యం మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని శంకర్ ప్రసాద్ నీ ప్రత్యేకంగా సన్మానించారు. ఆయన చేసిన విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వక్తలు విశేషంగా ప్రస్తావించారు.జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెద్దం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ"ఉపాధ్యాయులు కేవలం పాఠశాలల్లోనే కాక సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు. రాయపూడి భవాని ప్రసాద్ ఆ విలువలను ఆచరణలో చూపిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు .సన్మానితులైన ఉపాధ్యాయులు గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, అక్షరాస్యత విస్తరణ, వెనుకబడిన విద్యార్థుల సహాయం, రక్తదానం, పుస్తకదానం, ఆరోగ్య అవగాహన వంటి అనేక రంగాల్లో సేవలందిస్తున్నారు. విద్యార్థులకే కాకుండా సమాజానికీ ఆదర్శప్రాయులుగా నిలుస్తున్న ఈ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా మరింత మంది గురువులు సేవా కార్యక్రమాల్లో భాగమవుతారని ఫౌండేషన్ అధ్యక్షులు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజ సేవకు అంకితమై నిస్వార్థంగా సేవ చేస్తున్న కృషికి ,సమాజాన్ని మెరుగుపరచడానికి మీరు చూపుతున్న అంకితమైన భావాలకు కృతజ్ఞతలుగా జై భీమ్ యువసేన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ప్రతి సంవత్సరం ఐదుగురు ఉపాధ్యాయులను సన్మానించడం ఒక ఆనవాయితీ గా వస్తుందని. ఈ సంవత్సరం మానవతావాది , మున్సిపల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భవాని ప్రసాద్ , వల్లూరు కింబర్లీ విద్యాలయం కరస్పాండెంట్ %c% ప్రిన్సిపాల్ శ్రీ సుధా, శిరగాలపల్లి పల్లి ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ రవిచంద్ర, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బేతపూడి తెలుగు భాష ఉపాధ్యాయులు సంగటి రాజు, శ్రీ వైష్ణవి స్కూల్ ప్రిన్సిపల్ హరీష్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## 8 న ఎస్ జి ఎఫ్ దెందులూరు మండల స్థాయి క్రీడా ఎంపికలు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి

దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈనెల 8వ తేదీ బుధవారం ఎస్ జి ఎఫ్ మండల స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు, కబడ్డీ,కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్,యోగ, మరియు అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో అండర్ 14 బాలురు మరియు బాలికలు అండర్ 17 బాలురు మరియు బాలికలకు నిర్వహించబడుతాయి,ఈ సందర్భంగా మండల పిడి లు పి ఈ టీ లతో కొవ్వలి హైస్కూల్లో మండల కోఆర్డినేటర్ జి. శ్రీనివాసరావు అధ్యక్షత సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సమాయత్తమవుతున్నట్లు ఎంఈఓ తెలిపారు.

### మేము సైతం అంటూ చేయూతనిచ్చిన గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి



ఇటీవల కాలంలో గోపన్నపాలెం పంచాయతీ, మసీదుపాడు గ్రామం చెందిన కె సువర్ణ రాజు అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది.మిత్రుడు సువర్ణ రాజు ఆసుపత్రిలో ఉన్న సమయంలో వైద్య నిమిత్తం 56,000/- 10వ తరగతి మిత్రులు అందరు తమవంతు ఆర్థిక సహాయం చేసి వైద్య నిమిత్త అందించడం జరిగింది. మిత్రుడు సువర్ణ రాజు తన తల్లికి ఒకే కుమారుడు అవ్వడం వల్ల తల్లి అవస్థలు చూడలేక సువర్ణ రాజు మిత్రులు మరొకసారి మానవత్వంతో 25 కేజీల బియ్యం, ఒక నెలకు సరిపడా సరుకులు, కొద్ది మొత్తం ఆర్థిక సహాయం, అందజేసి మేము ఉన్నాము అంటూ చేయూతనిచ్చారు.

## విద్యుత్ వైర్లు సరి చేస్తూ ఉండగా ప్రమాదం

ప్రజా భూమి, కామవరపుకోట



విద్యుత్ వైర్లు సరిజేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరాతో వ్యక్తికి తీవ్ర గాయాలు.కామవరపుకోట మండలము ఆడమిల్లి గ్రామంలో కరెంట్ వైర్లు సరి చేసే క్రమంలో ఆడమిల్లి గ్రామానికి చెందిన బోనాల వంశీ వయసు 21 తీవ్రంగా గాయాలయ్యాయి. ఏలూరు ప్రైవేటు హాస్పిటల్ హుటా కొట్టిన తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అయినట్లు చెప్పారు.

## నేవీ ఆయుధ డిపో ఏర్పాట్లపై సిపిఐ బృందం పర్యటన

### సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య



ప్రజాభూమి, జీలుగుమిల్లి

నేవీ ఆయుధం డిపో ఏర్పాట్లు పైన సిపిఐ బృందం ఆయా ప్రాంతాలలో పర్యటన చేయనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య చెప్పారు. జీలుగుమిల్లి మండలం వంక వారి గూడెం గ్రామంలో ఏర్పాటు చేయనున్న నేవీ ఆయుధ డిపో పై ప్రజల సమస్యలు పరిష్కరించకుండానా, ఇష్టానుసారం ముందుకు వెళ్లడం సరియైన పంథా కాదని, దాని పైన సిపిఐ రాష్ట్ర బృందం పర్యటించి తుది నివేదిక సమర్పించనున్నట్లు అని చెప్పారు.

## జాతరను తలపించిన అమ్మవార్ల ఊరేగింపులు కోలాహలంగా నిమజ్జోత్సవాలు

ప్రజాభూమి, వేలేరుపాడు



విజయదశమి పర్వదిన సందర్భంగా పలు గ్రామాలలో కొలువుతీరిన అమ్మవారి విగ్రహాలను శనివారం జాతరను తలపించే విధంగా ఊరేగింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనోత్సవం కోలాహలంగా నిర్వహించారు. ఈ విధంగా మండల కేంద్రమైన వేలేరుపాడు, భూదేవి పేట, రుద్రం కోట, మేడిపల్లి తదితర గ్రామాలతో పాటు తెలంగాణ పరిధిలోని అశ్వరావుపేట, దమ్మపేట మండలాల నుంచి సైతం అమ్మవార్ల విగ్రహాలను, వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట గ్రామంలో గల పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం ఉత్సవాలను కొనసాగించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న... ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

ప్రజా భూమి, జీలుగుమిల్లి

పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీద భక్తులకు ఆమె స్వయంగా వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తన వంతు సహాయం క్రింద పదివేల రూపాయలను అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగిందని కమిటీ సభ్యులు తెలియజేశారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి సుమారు రెండు వేల మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ సభ్యులు తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

**ఆదివారం , 5 అక్టోబర్, 2025**


## పారిశుద్ధ్యం సిబ్బంది కొరతతో ప్రజలేపూడకతీకునే దుస్థితి

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ లో పారిశుద్ధ్యం సిబ్బంది కొరతగా ఉండడంతోపారిశుద్ధ్యం నత్త నడకన నడుస్తున్నాయి.ఇక్కడ పరిశుద్ధ సిబ్బద్ది కొరతతో ప్రజలే డ్రైన్ పూడికలు తీసుకునే పరిస్థితిని వ్యారపడింది. మున్సిపల్ అధికారులుస్థనిక డ్రైవర్స్ కాలనిలో డ్రైన్ పూడికతీసేసిబ్బంది లేకపోవడంతో మేమే పూడికతీసుకుంటున్నామని స్థానికులు వాపోతున్నారు. అకాల వర్షాలకు, దోమలు వల్ల వచ్చే వ్యాధిలికి భయపడి మేమే డ్రైనేజీలు క్లీన్ చేసుకునే పరిస్థితి వచ్చింది అని ప్రజలు అంటున్నారు. సిబ్బంది వేసుకొనే అవకాసం అదేశాలు ఉన్నా అధికారులు నియమిస్తులేదు. ఉన్న సిబ్బంది తో ఎంత పనిజరుగుతుఃదని అధికారులు ఆలోచన చేయడంలేదు బహుషా అధికారపార్టీ మెప్పుకోసమో ప్రమోషన్ కోసమో గాని స్థానిక కమీషన్ వచ్చిన దగ్గర్నుంచి అభివృద్ధి పనులకు కళ్ళెం వేస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు దగ్గర నుండి కార్మికులు పనిముట్లు వరకు ఏది కూడా చేయడానికి అంగీకరించరు.చిన్న స్థాయి ఉద్యోగులూ పనికి సంబంధించినవి కావాలని అడిగినా ప్రోపోజులు పెట్టినా కక్షసాధింపు సోకాసుల నోటీసుతో బెదిరింపులు ,అధికారులకు ఇష్టమైన వారిని అందలం ఎక్కిస్తారు ఇష్టం లేనివారిని పురుగులా చూస్తారు అని మున్సిపల్ సిబ్బంది లో గుసగుసలు. ఇలాంటి బాద్యతలేని అధికారివలన పిఠాపురం మున్సిపల్ శానిటేషన్ పనులుఅట కేక్కినట్లే అని ప్రజా అభిప్రాయం. ఇప్పటికేయినా ప్రజా ప్రతినిధులు ప్రజాప్రతినిధులు ఆలోచించి పిఠాపురం పరిస్థితి ఎక్కడవేసిగొంగలి అక్కడే అన్నట్లుగా కాకుండా వెంటనే పరిశుద్ధ కార్మికులను నియమించాలని అధికారులను వేడుకుంటూన్నారు.

## పాత గేయ క్షేత్రంలో ఉండి లెక్కింపు 44 రోజులుగాను రూ12,91,120/





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయ హుండీ లెక్కింపు ఆదాయం 44 రోజులు గాను రూ.12,91,120/శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయ క్షేత్రంలో హుండీ లెక్కింపు కార్యక్రమం, డి.ఇ.ఓ కనపర్తి నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, పర్యవేక్షణలో ఆలయ సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ ఏసీ ఈవో మాట్లాడుతూ 44 రోజులకుగాను 12,91,120/- రూపాయిలు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అర్చకులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఆనందరావు,

అమలాపురం ప్రజాభూమి,




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటో డ్రైవర్లు సేవలో అంటూ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు భారీ ఎత్తున కార్యక్రమం ప్రారంభిం చారు. ఆటో డ్రైవర్లు కు కూటమి ప్రభుత్వం 15 వేలు ఇచ్చి ఆదుకుంటుం దన్నారు. ముఖ్య మంత్రి అన్న మాట ప్రకారం ఈ మొత్తాన్ని అందిచ్చారని ఎమ్మెల్యే అన్నారు. కార్మికుల జీవితాల్లో వెలిగి నింపాలనదే తమ కోటమీ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఆనందరావు అన్నారు. అనంతరం పేరూరు వై జంక్షన్ నుంచి భట్నవిల్లి వరకు ఆటో ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే ఆనందరావు కొద్దిసేపు ఆటో నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చేట్టి చంద్రమౌళి, నాయకులు చిక్కాల గణేష్, బొర్రా ఈశ్వరారావు, పేచ్చేట్టి విజయలక్ష్మి, గంధం పల్లంరాజు, బొర్రా చిట్టిబాబు, ఆర్ డి ఎస్ ప్రసాద్, నాగ మానస, లింగోలు పండు, సుదా చిన్నా, వాసంశెట్టి చినబాబు మహాదశ నాగేశ్వరరావు, మాకినీడి అన్నపూర్ణ, బత్తుల ప్రసాద్, అయితాబత్తుల రాజశేఖర్, వలవల శివ రావు, ఆశెట్టి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న సన్నిధిలో రాష్ట్ర వాలీబాల్ కోచ్


ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న సన్నిధిలో రాష్ట్ర వాలీబాల్ కోచ్ శనివారం స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మన్ సాదర ఆహ్వానం పలికారు. ఈయన ముదునూరి చలపతి రామ కృష్ణంరాజు, తాడిపూడి గ్రామం, ఆత్రేయపురం మండలానికి చెందినవారు, ప్రస్తుతం హైదరాబాదులో కస్టమ్స్ %ఊ% సెంట్రల్ ట్యాక్స్ జిఎస్టి ఇన్స్పెక్టర్గా సేవలందిస్తున్నారు. ఆయన అంతర్జాతీయ వాలీబాల్ %ఊ% బీచ్ వాలీబాల్ క్రీడాకారుడుగానే కాకుండా, ప్రస్తుత భారత బీచ్ వాలీబాల్ జట్టు కెప్టెన్గా గుర్తింపు పొందారు. ఎఫ్.ఐ.వి.బి. లెవల్-%××% సర్టిఫైడ్ కోచ్గా, రెండు దశాబ్దాలకు పైగా విశిష్టమైన క్రీడా ప్రస్థానం కొనసాగించారు. ఇటీవల ఆయన వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అథ్లెట్స్ కమిషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ, రష్యా యూత్ ఒలింపిక్ గేమ్స్ (2005) స్వర్ణం, మాల్దీవులు ఏవిసీ కాంటినెంటల్ కప్ (2015) స్వర్ణం సాధించి దేశానికి గౌరవం తెచ్చారు. జాతీయ స్థాయిలో కూడా 35వ నేషనల్ గేమ్స్ (2015) స్వర్ణం, 22వ నేషనల్ బీచ్ ఛాంపియన్షిప్ (2022) స్వర్ణం గెలిచారు. భారత యువజట్లకు కెప్టెన్గా వ్యవహరించి, దేశీయ, విదేశాలలో ప్రొఫెషనల్ వాలీబాల్ ఆడిన ఆయన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్లకు కోచ్ గా సేవలందిస్తూ, కొత్త తరం వాలీబాల్ ప్రతిభను తీర్చిదిద్దుతున్నారు.

## జగ్గంపేటలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట




కాకినాడ జిల్లా.జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ముందుగా రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆటో డ్రైవర్లతో కలిసి జ్యోతుల నవీన్ ఆటో నడుపుతూ ఆటో ర్యాలీగా మండల ఆఫీసుకి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభకు జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జ్యోతుల నవీన్ ఆటో డ్రైవర్లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారు. అని అన్నారు

తొలి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు ఆర్థిక సాయం. జరిగిందని జగ్గంపేట నియోజకవర్గంలో 1688 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని ఇంకా 139 మంది అనర్హుల జాబితాలో ఉన్నారని వారికి కూడా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పెషలాఫీసర్సత్యనారాయణకు నవీన్ తెలియజేశారు.ఆటో, క్యాబ్, ట్యాక్సీలను సొంతంగా కలిగి ఉండి.. వాటిని నడుపుకొంటూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని నవీన్ తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు అన్ని విధాల సహాయ అందించేందుకు సహాయక కేంద్రం మండల ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఆటో డ్రైవర్లకు అన్ని విధాల సహాయం అందించేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలియజేశారు. నియోజకవర్గం అని ఆటో డ్రైవర్ల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ ద్వారా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం: తాతయ్య బాబు వెంకటేష్

**ఆటో కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.**

**పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి .**

ప్రజాభూమి,రామచంద్రపురం.




పాయకరావుపేట ఎమ్మెల్యే ప్రియతమ రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకుఆటో డ్రైవర్ల సేవలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని గత ప్రభుత్వం పదివేల రూపాయలు ఇస్తే మన ప్రభుత్వం ప్రస్తుతం 15000 రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చి సహాయంగా నిలబడిందని మన రాష్ట్రంలో రెండు లక్షల 90000 మంది ఆటో డ్రైవర్లకు ఉపయోగ పడేలా అలాగే మన అనకాపల్లి జిల్లాలో 13 వేల మందికి ఉపయోగపడేలా ఆటో డ్రైవర్లకు మనీ వేయటం జరిగిందని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పేర్కొన్నారు పాయకరావుపేట లో ఆటో డ్రైవర్ల సేవలో జరిగిన కార్యక్రమానికి రేపటి టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు పద్దు వరహాలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సుమారు 1400 కోట్ల నిధులతో రాష్ట్రంలో ఎక్కడా కూడా గోతులు లేకుండా రోడ్లన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ గారు రాష్ట్రంలో ఎక్కడా కూడా గోతులు లేకుండా రోడ్లన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ గారు తీర్చిదిద్దారని తెలియజేశారు తీర్చిదిద్దారని తెలియజేశారు ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని పూర్తిగా అమలు చేశామని ఇప్పుడు ఆటో డ్రైవర్లకు కూడా అందుబాటులో ప్రభుత్వం పని చేస్తుందని మన పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 1900 మంది కార్మికులు లబ్ధి పొందారని తెలియజేశారు కార్యక్రమంలో జనసేన నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజలకు అందుబాటులో అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి ముందుకు వెళుతుందని ఆటో కార్మికులు అందరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ రాష్ట్ర నాట్యకల మండలి డైరెక్టర్ విలియం కేరి అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు పాయకరావుపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు మహిళా కన్వీనర్ప్రసాద్ ఆటో డ్రైవర్ల సంఘ అధ్యక్షులు అనేకమంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు రామకుమారి ప్రసాద్ ఆటో డ్రైవర్ల సంఘ అధ్యక్షులు అనేకమంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం






ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అంబేద్కర్ భవన్లో శనివారం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాజు గారి కోటలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా పిఠాపురంఅంబేద్కర్కు వర్మ రావడంతో ఆనందోత్సవం ఆటో డ్రైవర్లు స్వాగతం పలికారు. వర్మ అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. భారతదేశంలోనే అధిక మొత్తంలో సామాజిక భరోసా పింఛన్లను మన ప్రభుత్వమే అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ భరోసా పింఛన్ 4000 కూటం ప్రభుత్వం ఇస్తుందన్నారు పింఛన్లతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయని తెలిపారు. నేడు ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ పథకంలో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ తుమ్మల బాబు జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రేడు శ్రీనివాస్ పెండం దొరబాబు టిడిపి నాయకులు జనసేన వీర మహిళలు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు,

## వికాస లో అక్టోబర్ 7 ఉద్యోగమేలా

అమలాపురం ప్రజాభూమి,



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈనెల 7వ తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు గల వికాస కార్యాలయం మినీ ఉద్యోగమేలా నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల ఒక ప్రకటనలో తెలిపారు.ఫాక్సకన్ కంపెనీ బెంగళూరు మరియు పహార్పూర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీ లకు సంబంధించి ఇంటర్వ్యూలు మంగళ వారం ఉదయం 10 గంటల నుండి జరుగును కావున జిల్లాలోని 30 సంవ త్సరాల లోపు వయస్సు కలిగిన స్త్రీ పురుష అభ్య ర్థులు మీయొక్క బయోడేటా తో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలు పూర్తి అయినా వెంటనే ఎంపికైన వారికి అప్పోయింట్మెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరుగు తుందని ఆయన తెలిపారు.

## గండేపల్లి లో ఘనంగా అమ్మవారి మహా పూర్ణాహుతి.



ప్రజా భూమి గండేపల్లి.

మండల కేంద్రమైన గండేపల్లి లో చెరువుగట్టుపై వేంచేసియున్న శ్రీ మహర్షి జ్యోతిషాలయంలో గల అమ్మవారి పీఠంలో అత్యంత వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు పూర్తయ్యాయి. వేద పండితులు దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ దువ్వూరి శేషగిరి శాస్త్రి సిద్ధాంతి ఆధ్వర్యంలో శనివారం ఉదయం మహా పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులతో పాటు చాగంటి వీర వెంకట సత్యనారాయణ, రెడ్డి సుబ్బారావు, మద్దిపట్ల రామకృష్ణ, చుండు శ్రీను, ముల్లంగి నరసింహారెడ్డి మరియు గ్రామంలో మహిళా భక్తులతో పాటు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాలు ,తీర్థప్రసాదాలు ఆల్పాహారం నిర్వహించారు.

## రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

గత ప్రభుత్వం చేసిన పది లక్షల అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు వేసిన టెక్సలు ద్వారా అప్పు తీరుస్తున్నాం. రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన హామీలకు కట్టుబడి మరెన్నో సంక్షేమ పథకాలను చేపడుతున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ పేర్కొన్నారు. శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ ఆటో కార్మికుల కుటుంబ సంక్షేమం కోసం కోటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సేవా పథకాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం విచ్చేశారురాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తో ప్రారంభించారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించగా, ఏలేశ్వరంలో స్థానికంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. నియోజకవర్గంలో మొత్తం 1561 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 2 కోట్లు 34 లక్షలు రూపాయిలు పంపిణీ చేయబడినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్తో పాటు మునిసిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ రాజశేఖర్, డీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా టీడీపీ అధ్యక్షులు నవీన్ కుమార్, తోట నవీన్ కుమార్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు కిలోమీటర్లపాటు ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించగా ప్రజల్లో ఉత్సాహం నెలకొంది.

ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ, సానా సతీష్ బాబు స్వయంగా ఆటోలు నడపడం విశేషం. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి భరోసా కోసం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రజల మనసులను గెలుచుకుంటున్నాయని, ఆటో డ్రైవర్ల సేవలో పథకం కూడా ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు సంతోషంగా ఉండటం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని, ఈ పథకం ఆ దిశగా ఒక పెద్ద అడుగు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఆనందంతో ఆటో డ్రైవర్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## న్యాయం కోసం ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

**- ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

ప్రజాభూమి, జగ్గంపేట




జగ్గంపేట శివారు, రామవరం పంచాయతీ పరిధిలోని రంగవల్లి నగర్ లో నివసిస్తున్న ఎరుకల కులానికి చెందిన వారిపై రామవరం గ్రామానికి చెందిన అగ్రవర్ణాల కు చెందినవారు దాడి చేసిన సంఘటనలో దోషులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసి ఎరుకల కు న్యాయం చేయాలని, డిమాండ్ చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో చలో కాకినాడ కలెక్టరేట్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలియజేశారు. శనివారం రంగవల్లి నగర్ లో ఈ విషయంపై బాధితులు వారి మద్దతుదారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎరుకల కులానికి చెందిన పెద్దలు, బాధితుల బంధువులు, రంగవల్లి నగర్ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అర్ధరాత్రి ఎరుకల ఇళ్లల్లోకి చొరబడి వారిపై దౌర్జన్యం చేసి, నిర్బంధించి పుట్టిన అగ్రవర్ణాలకు చెందిన దోశలను అరెస్టు చేయకుండా పోలీసులు కాలియాపన చేస్తున్నారని, అగ్రవర్ణాలకు చెందిన దోషులు తమ అధికార బలంతో తప్పించుకుంటున్నారని ఆరోపించారు. కేసును తారుమారు చేసే విధంగా కాలయాపన చేస్తున్నారని అనిపిస్తుంది అన్నారు. తక్షణమే అడబాల సాయి, అడబాల అయ్యప్ప, దివిటీల శివ, ముమ్మిడివరపు వీర వెంకటరమణ అడబాల పవన్ లను తక్షణమే అరెస్టు చేసే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో కలెక్టరేట్ కార్యక్రమానికి పిలుపునిచ్చి, సోమవారం కాకినాడ కలెక్టరేట్లో జరుగు పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కి వినతి పత్రం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు, శ్రీను ,శివ, శ్రీరామ్, లక్ష్మీ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
ఆదివారం , 5 అక్టోబర్, 2025

# ఆటో డ్రైవర్ సేవలో పథకానికి లేపాక్షి నాయకులు సంఘీభావం



ప్రజా భూమి, లేపాక్షి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ సెంటర్లో ప్రారంభిస్తున్న ఆటో డ్రైవర్ సేవలు పథకానికి లేపాక్షి టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. మండల కేంద్రమైన లేపాక్షి లో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, మండల టిడిపి కన్వీనర్ అఖిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ల నేతృత్వంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అర్హులందరికీ వర్తింప చేశారన్నారు. అనంతపురం సత్యసాయి జిల్లాల్లో చెరువులను నింపేందుకు హంద్రీనీవా నీటిని కాలువలకు వదిలారని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని అమలు చేసి ప్రతి ఆటో డ్రైవర్ ఖాతాలో 15000 జమ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు ?435.35 నిధులను వెచ్చించడం కూడా జరిగిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, బయన్నపల్లి రవి, గంగిరెడ్డి, షేక్షావలి,రమేష్ గౌడ్, సిటీ ఆంజనేయులు, అంగడి అంజి, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి ఈ పథకం పుట్టింది

ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం సందర్భంగా పరిటాల శ్రీరామ్

ధర్మవరంలో మూడు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమం



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి పుట్టిందని ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఈ పథకం ప్రారంభం ఘనంగా జరిగింది. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుంచి టిడిపి, బిజెపి,జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్,శేఖర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రవాణాశాఖ అధికారులు,ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో 1130 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ.1.69కోట్లు జమ చేశారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారి కష్టాలు చూసి సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. అలాగే ఇప్పుడు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. ఎన్నికల నామినేషన్ సమయంలో మంత్రి సత్య కుమార్ ఊరేగింపుకు భారీ జన స్పందన వచ్చిందని.అయితే ఆ జనం మధ్యన ఇరుక్కుపోయి నామినేషన్ కు సమయం ముగిసి పోయే పరిస్థితి వచ్చిందన్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో ఒక ఆటో డ్రైవర్ రావడంతో ఆటోలో వెళ్లి నామినేషన్ వేశారన్నారు. రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి సంఘటన జరిగి ఉండదని.ఆ రోజు ఆటో డ్రైవర్ చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ విధంగా మంత్రి సత్య కుమార్ తో పాటు మాకు ఆటో డ్రైవర్లతో ఎంతో అవినావ సంబంధం ఉందన్నారు.ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా చేయూతనందించాలన్న ఉద్దేశంతోనే పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా ఎంతో కొంత వారికి ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పథకాల రూపంలో సిక్సర్ల మీద సిక్సర్లు కొడుతోందని.. అయితే ఎవరికైనా కావాల్సింది ప్రజల నుంచి అభినందనలు సహకారం అని అన్నారు.తమ ప్రభుత్వం కూడా ప్రజల నుంచి సహకారం మాత్రమే కోరుతోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు.మీ సహకారంతో మరింత ముందుకు వెళ్లే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు.ఈరోజు ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం అన్నది చాలా ఉపయోగపడుతుందన్నారు.దీనిపై డ్రైవర్లు కూడా సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

-ఉప విద్యాశాఖ అధికారి రెడ్డప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రెడ్డప్ప పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని పెద్దగుద్దంపల్లిలో ఉన్న ఉషోదయ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని తెలిపారు. దేవుడి పూజకు పుష్పాలు ఎంత ప్రాముఖ్యమో వికసించే పుష్పాల లాంటి విద్యార్థులను ఉన్నత దశ నుంచి స్థాయికి తీసుకురావడంలో ఉపాధ్యాయుని పాత్ర అద్వితీయమైనది అని తెలియజేశారు. విద్యార్థులకు నైతికతతో పాటు నూతన సాంకేతిక విధానాన్ని కూడా వివరించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యం అనే అంశాలపై విద్యార్థుల దృష్టి సారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ డిఇఓ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఎంఈఓ, ఉషోదయ పాఠశాల ఎజిఎం రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శివారం, ఏవోఆరుణకుమారి, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు

"ఆటో డ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఆటో ప్రదర్శన

ప్రజాభూమి, అనంతపురము




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తారు, చేసేదే చెబుతారు అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో.. "వాహన మిత్ర పథకం" ప్రారంభం సందర్భంగా శనివారం ఆటో డ్రైవర్లతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లతో కలిసి ఎమ్మెల్యే భారీ ప్రదర్శనలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ భారీ ప్రదర్శనలో భారీగా ఆటో డ్రైవర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ఆటో నడిపి, మున్సిపల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లతో కలిసి పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో ఆటో డ్రైవర్లు తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పథకం అమలులో భాగంగా అనంతపురం జిల్లాకు చెందిన మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15వేలు ఆర్థిక సాయం అందుతోందన్నారు. రాష్ట్రంలో మొత్తం 2.90 లక్షల మందికి 436 కోట్ల రూపాయలను ఈ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు అందజేస్తున్నారని, జిల్లాలో 9,275 మంది.. అర్బన్ లో 1500 మందికి లబ్ధి చేకూరుతోందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారు. గత ప్రభుత్వం కేవలం కొంత మంది ఆటో డ్రైవర్లకు రూ.10వేలు ఇచ్చింది. ఈ ప్రభుత్వంలో రూ.15వేలు ప్రతి ఏటా అందజేస్తుంది. రవాణా రంగం వృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఇది" అన్నారు.

## తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటును విజయవంతం చేయండి

టోర్నమెంట్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఈశ్వరప్ప

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ గవర్నమెంట్ లు నవంబర్ 8వ తేదీ 9వ తేదీలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఈశ్వరప్ప తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చెస్ పోటీలు యొక్క వివరాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ చెస్ట్ టోర్నమెంట్ యువర్స్ ఫౌండేషన్,హాయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ జస్ట్ పోటీలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన చెస్ట్ క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ చెస్ పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.మొత్తం 60 వేల రూపాయలు విలువచేసే నగదును పంపిణీ చేయబడుతుందని తెలిపారు.ప్రథమ నగదు బహుమతి 8000,రెండవ నగదు బహుమతి 6000,మూడవ నగదు బహుమతి 4000,నాలుగవ నగదు బహుమతి 3000,ఐదవ నగదు బహుమతి 2000 తదితర నగదుగా ఉంటుందన్నారు. ప్రవేశ రుసుము 600 రూపాయలు ఉంటుందని,ఈ రుసుమును నవంబర్ 8వ తేదీలోగా చెల్లించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, అనంతపురం జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రవి,ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ సుమన్, హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ హానర్ బుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి. వి.సుబ్బారావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు చాంద్బాషా, సెక్రటరీ జాకీర్ హుస్సేన్, యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర,కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, వై కే శ్రీనివాసులు సభ్యులు పాల్గొన్నారు.

## అనంత జిల్లాలో "ఆటో డ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభం..

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



మరో హామీని నెరవేరుస్తూ.."ఆటో డ్రైవర్ల సేవలో.." పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ప్రారంభం సందర్భంగా శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రం దగ్గరలో చెరువు వద్దనున్న ముసలమ్మ కట్ట నుంచి ఆటోల ర్యాలీని పచ్చజెండా ఊపి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తదితరులు ప్రారంభించారు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి సచివాలయం వరకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఎంపీపీ సునీత, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిస్టిక్ మిషన్ వాత్సల్య %ఢ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల, సచివాలయం-1 వద్ద నిర్వహించిన "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ, "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం జరుగుతోందన్నారు., ప్రతి వర్గాన్ని ఆదుకోవాలని గొప్ప ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఏడాదికి 15,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న సహకారంతో ప్రతి వర్గాన్ని ఆదుకుంటూ, చైతన్య పరుస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమన్వయం చేస్తూ మారుమూల గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటోడ్రైవర్ల సేవలో.. పథకం అమలు చేయడం పట్ల ఆటో యూనియన్ తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వైద్యులు గోవర్ధన్ రెడ్డి 70 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటి శుక్లాల సమస్య ఉన్న వారిని 25 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన వారికి కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు పొందాలన్నారు. ?ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, రోటరీ సభ్యులు ఓబులకొండయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల రోటరీ క్లబ్ సభ్యులకు, పుష్పగిరి కంటి ఆసుపత్రి బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బోధనలో విషయ పరిజ్ఞానం ముఖ్యం!

- విద్యార్థులతో మమేకం కావాలిఉపాధ్యాయ వృత్తికి మించింది లేదు



ప్రజాభూమి, , హిందూపురం ప్రతినిధి

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని, ఆ వృత్తి లభించడం గర్వకారణమని పెనుకొండ డివిజినల్ ఉప విద్యా శాఖ అధికారి రెడ్డప్ప పేర్కొన్నారు. 2025 డియస్సి లో ఇటీవల ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారికి స్థానిక బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 8 రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఇంతటి పోటీలో ఎంపిక కావడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో ఎప్పుడు లేని విధంగా 2025 డియస్సి నూతన ఉపాధ్యాయులకు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం, ఏకంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడమే కాక, వృత్తిలో చేరక మునుపే శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ నేపథ్యంలో ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో చేరబోతున్న అందరూ బాధ్యతా యుతంగా, అంకిత భావంతో పనిచేసి అటు విధ్యాభివృద్ధికి, ఇటు సమాజ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. ప్రధానంగా విద్యార్థులతో మమేకం అవుతూ బోధన చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు దుస్తుల ధారణ... నడవడిక విషయంలో సంప్రదాయాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కార్య నిర్వహణ జిల్లా అధికారి మాలిక్, మండల విద్యాశాఖ అధికారులు శేషాచలం, గంగప్ప, ప్రసన్న లక్ష్మి, డైట్ పరిశీలకులు ప్రభాకర్, ఆదర్శ్, భారత్ విద్యా సోసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస రెడ్డి..ఎస్ ర్ పి బాబా.... ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిపల్లిలో పోలీసుల పల్లెనిద్ర.

అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలి.

హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లిలో హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీసులు సమాచారం కోసం కలియతిరిగారు.ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సీఐ జనార్ధన్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. సిఐ జనార్దన్ మాట్లాడుతూ, గ్రామంలో సమస్యలు సృష్టించే వారు ఎవరైనా ఉన్నారా అని ప్రజలను ప్రశ్నించారు. రౌడీ షీటర్ల వల్ల గ్రామంలో సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆస్తి తగాదాలను పెద్దమనుషుల సమక్షంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత, ఆత్మహత్యా ధోరణలు, పిల్లల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా భద్రత కోసం గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై చెన్నప్ప, పోలీసులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగాలి-ఫిర్యాదుల పెట్టెను సద్వినియోగం చేసుకోండి

-సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కారాగారాల నుండి బయటకు వెళ్లిన తర్వాత మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి తప్పులు చేసి జైలుకు వచ్చారు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే న్యాయవాదులు ఉన్నారా, ప్రతివారం వైద్య సేవలను నిర్వహిస్తున్నారా, జైలు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారా అన్న విషయాలపై ఆరా తీశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు వస్తుంటారని, కనీసం ఇప్పటి నుండినైనా మార్పు రావాలన్నారు. . స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఉద్దేశంతోనే ఫిర్యాదులు పెట్టెను ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ ఎలాంటి సమస్య ఉన్నా కాగితంపై రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలన్నారు. నీటి సమస్య ఉన్న, వైద్య సదుపాయాలు లేకపోయినా, సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్న, నాణ్యమైన ఆహారాన్ని అందించక పోయినా ఫిర్యాదు చేయవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. 90 రోజులకు పైగా జైలులో ఉన్న రిమాండ్ ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేసి ఉంటే ఖచ్చితంగా బెయిల్ వస్తుందని తెలిపారు. ఉపకారాగార అధికారులు కుటుంబ సభ్యులను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వైద్యులు పరీక్షల నిమిత్తం రావడం లేదని తెలుసుకున్న న్యాయమూర్తి వెంటనే లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమప్ప, న్యాయవాది నవేరా, లోక అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని

ముఖ్యమంత్రికి, డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి



ప్రజాభూమి, అనంతపురము

ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు, వారి సమస్యల పరిష్కారానికి, వారి నిరంతర పోరాటాలకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి అండగా ఉంటుందని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి నేత డా. పోతుల నాగరాజు పేర్కొన్నారు. రాష్టంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఇలా అనేక అంశాలపై అక్టోబర్ 7న విజయవాడలో ఉపాధ్యాయ ఉద్యమ కార్యాచరణ వేదిక (ప్యాప్టో) ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమానికి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డా. పోతుల నాగరాజు డిమాండ్ చేశారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

ఆదివారం , 5 అక్టోబర్, 2025

## అక్రమార్కులపై కన్నేసి ఉంచండి..ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దు

### పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, పులివెందుల



అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై కన్నేసి ఉంచాలని ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారుల కు సూచించారు. శనివారం ఆయన సబ్ డివిజన్ కార్యాలయం,పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత కేసులు గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందు ల ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించామని ముఖ్యంగా గంజాయి విక్రయించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే జూదం, మట్కా నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపు తామని పదేపదే అలాంటి అసాంఘిక కార్యక్రమా లు పాల్పడే వారిని జిల్లా బహిష్కరణ చేయడానికి కూడా ఉపేక్షించమన్నారు. ఘర్షణలు పాల్పడే వారిపై రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని హెచ్చరించా రు .ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్, సీఐ సీతారామిరెడ్డి,ఎస్ఐలు పాల్గొన్నారు.

## నూతన క్రిస్టియన్ కాలనీ ఏర్పాటు చేయాలనీ మంత్రికి వినతి



ప్రజాభూమి,వేముల

మండల కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ వాసులకు నూతన కాలనీ ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. శనివా రం పులివెందుల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి సవితను బీటెక్ రవి,వేల్పుల సొసైటీ కమిటీ మెంబర్ తొలిసాకు రాము,రాంపతాడు నాగేంద్ర బాబు, కాలనీ వాసులతో కలిసి మంత్రినీ కలిసిన పేర్ల పార్థసారథి రెడ్డి, శేషా రెడ్డిలు మాట్లాడుతూ క్రిస్టియన్ కాలనీ వాసులకు ప్రస్తుతం ఉన్న కాలనీ చాలా ఇరుకుగా ఉందని కేవలం మోటర్ బైక్ వెళ్లేంతా దారి మాత్రమే ఉందని కొత్త గృహాలకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని నూతన కాలనీకి స్థలం కేటాయించాలని అలాగే అర్హత ఉన్న వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ వెంటనే సంబంధిత అధికా రులతో మాట్లాడి నూతన కాలనీ ఏర్పాటు చేస్తామ ని నూతన కాలనీకి అన్ని చర్యలు తీసుకొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు కూడా మంజూ రు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలంలోని బొప్పాపురం గ్రామంలో శ్రీ సీతారామ స్వామివారి 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తజనుల సమక్షంలో అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తమ సతీమణితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు ఆశీర్వచనాలు అందించారు.కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి తమ సతీమణి సాహితితో కలిసి పాల్గొని భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.తరువాత వేదపండితులు ఎమ్మెల్సీకి, ఆయన సతీమణికి మరియు ఆదిత్య రెడ్డి దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, రఘు రెడ్డి ,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆటో డ్రైవర్ సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం

### - జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

ఆటో రిక్షా, మాక్సి క్యాబ్ మోటార్ డ్రైవర్ల లబ్ది దారులకు రాష్ట్ర వ్యాప్తంగా 2,90,234 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15000/- చొప్పున అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జనసేనపార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత ,ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. శనివారం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రైవర్ పథకం కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఏడాదికి మొత్తం రూ. 435.35 కోట్లతో అమలు చేయడం జరిగిందని చెప్పారు. దీంతో డ్రైవర్ల కళ్ళల్లో ఆనందానికి అంతులేదని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడానికి తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు.



## ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు విడుదల - సీఎం చంద్రబాబు

### టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య


ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు ఆర్థిక ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున మొత్తం రూ.436 కోట్లు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం లబ్ధి రాష్ట్రంలోని 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు లభించనుంది ఇది తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా చేపట్టిన మరో ముఖ్యమైన చర్యగా ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ "కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒకదాని తరువాత ఒకటి అమలు చేస్తున్నాం. ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం" అని తెలిపారు సంక్షేమ పథకాల వరద ఇతర ముఖ్యమైన పథకాలు 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీమూడు గ్యాస్ సిలిండర్ల కోసం రూ.8,735 కోట్లు శ్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు రైతులకు రూ.7,000 తొలి విడత ఆర్థిక సహాయం పోలవరం, అమరావతి ప్రాజెక్టులకు వేగం ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులతో పాటు ఆటో యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. మామిళ్ల ఈశ్వరయ్య, మాడ జయ కృష్ణ, శివరాజు, ఖాదర్ భాషా, సుభాన్, మౌలాలీ, కొండసుబ్బయ్య వంటి నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు ప్రజల్లో విశ్వాసం %-% ప్రతిపక్షాలు అవాక్కవుతున్నా ఈ కార్యక్రమం సందర్భంగా ఆటో డ్రైవర్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ర్యాలీలు నిర్వహించారు. ఒంటిమిట్ట రామాలయం నుండి గ్రామ వీధుల వరకు ఆటో ర్యాలీ జరిగినది కూటమి ప్రభుత్వం ప్రకటించని కొత్త సంక్షేమ పథకాలను కూడా ప్రవేశపెడుతూ ప్రజలలో విశ్వాసాన్ని నిలుపుకుంటోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. అదే సమయంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల తప్పుడు ఆరోపణలపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతున్నారని విమర్శించారు.

## "గురువులే ప్రపంచానికి మార్గదర్శకులు"

ప్రజా భూమి తొండూరు:




ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం - ప్రంచవ్యాప్తంగా అక్టోబర్ 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు.యునెస్కో, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) కలిసి 1994లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించినప్పటి నుంచి, ఉపాధ్యాయులకు మరింత గౌరవం, ఆయా దేశాల్లో విద్యను ప్రోత్సహించడంలో వారి పాత్రను చాటి చెప్పేలా ఈ దినాన్ని నిర్వహిస్తున్నారు.చరిత్ర వెనకున్న నేపథ్యం1966లో ఫ్రాన్స్‌లోని పారిస్‌లో జరిగిన భారీ అంతర్జాతీయ సమావేశంలో 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించారు. దీనిలో ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, వారి ఉద్యోగ పరిస్థితులను మెరుగుపర్చేందుకు అంతర్జాతీయ ప్రమాణాలపై దృష్టి సారించారు. ఈ నివేదిక ఆమోదించిన అక్టోబర్ 5వ తేదీ నుండి ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుతుంటారు.గణనీయమైన ఆచరణలుఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు ఉపాధ్యాయులకు ఘన సత్కారాలు ఇస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటాయి. ఉపాధ్యాయులు చేసే సేవలను గుర్తిస్తూ విద్యార్థులు, అధికారులు, తల్లిదండ్రులు కలిసి అభినందనలు తెలుపుతారు.ప్రతి సంవత్సరం యునెస్కో ప్రత్యేకంగా ఒక థీమ్‌ను ప్రకటిస్తుంది. దీనిపై నిపుణులు, పాఠశాలలు, విద్యావేత్తలు చర్చలు చేయడం, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఉద్యమాలు జరగడం విశేషం.ఉపాధ్యాయులదే విశేష బాధ్యతఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాల జ్ఞానమే కాకుండా, విలువలు, నైతికత, సామాజిక హుందాతనం నేర్పిస్తారు. ఉదాహరణకు, భారతదేశంలో సెప్టెంబర్ 5న, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. మరికొన్ని దేశాల్లో అక్టోబర్ 5న, ఇతర దేశాల్లో వేర్వేరు తేదీల్లో జరుపుతారు.మానవాళికి విద్య - గురువులదే మార్గదర్శకంఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా, సమాజం మొత్తం ఉపాధ్యాయులను స్మరించుకుని, వారికి కృతజ్ఞతలు తెలుపుతుంది.. కొత్త తరం బాధ్యతాయుతంగా ఎదగాలని మనం ఆకాంక్షిద్దాము.

## తాగునీరు, సాగునీరుపైనే తొలి ప్రాధాన్యత: కలెక్టర్ శ్రీధర్

ప్రజా భూమి, పులివెందుల



పెంచికల బసిరెడ్డి రిజర్వాయర్ నుండి త్రాగునీరు, సాగునీటికే అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. శనివారం తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ) చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తో కలసి పులివెందుల సిబిఆర్ ప్రాజెక్టును సంయుక్తం గా పరిశీలించారు. ఈ పర్యటనలో రిజర్వాయర్ నిర్వహణ, నీటి నిల్వలు మరియు సరఫరా వ్యవస్థలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడు తూ, పీబీసీ రిజర్వాయర్ ఈ ప్రాంతానికి 'జీవనా ధారం' వంటిదని స్పష్టం చేశారు.తాగునీటిపై ప్రాధాన్యత: "పులివెందుల పట్టణంతో సహా చుట్టుపక్కల గ్రామాలన్నింటికీ ఏ ఒక్క రోజు కూడా తాగునీటి కొరత రాకూడదు. ఇది మా మొట్టమొదటి ప్రాధాన్యత. వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి,అని అధికారులను ఆదేశించారు.

?రిజర్వాయర్ నుంచి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వరకు నీటి సరఫరా జరిగే పైప్‌లైన్లను, పంపింగ్ స్టేషన్లను ప్రతి వారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా లీకులు ఉంటే తక్షణమే మరమ్మతులు చేయాలని సూచించారు.

?సాగునీరు వృథా వద్దు: తాగునీటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన జలాలను రైతాంగానికి సాగు కోసం సమర్థవంతంగా అందించాలి. కాలువల్లో పూడిక లేకుండా చేసి, నీరు వృథా కాకుండా చూసే బాధ్యత ఇరిగేషన్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా అన్ని చెరువులను నీటితో నింపాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉందని, గండికోట నుండి లిఫ్ట్ ద్వారా రోజుకు ఎన్ని క్యూ సెక్కుల నీళ్లు వస్తున్నాయని ఆయన అధికారులు అడిగి తెలుసుకున్నారు.మారెడ్డి జోగిరెడ్డి మాట్లా డుతూ ప్రాజెక్టుల నిర్వహణలో సమర్థత అవస రమని తెలిపారు.రిజర్వాయర్ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని రకాల ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని కోరారు. గేట్ల మరమ్మతులు, కట్ట భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సూచిం చానీటి విడుదల విషయంలో కచ్చితమైన సమయ పాలన పాటించాలి. "రైతులకు ఏ రోజు నీరు అందుతుందో స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. నీరు చివరి ఆయకట్టు రైతుకు కూడా అందేలా చూడాలి," అని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,పులివెందుల మున్సిపల్ కమిష నర్ రాముడు జలవనరుల శాఖ అధికారులు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ పెండింగ్ సమస్యలపై ఫ్యాప్టో బైక్ ర్యాలీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో)ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

శనివారం సాయంత్రం పోరుమామిళ్లలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఈ బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి, యు.సుబ్రహ్మణ్యం,కె.చెన్నయ్య,బి. సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే క్రమంలో ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించమని నెత్తి నోరు కొట్టుకుంటుంటే వినే నాథుడే కరువయ్యాడన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల మధ్య ఉండే అసంబద్దాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరోనా తదితర విపత్కర పరిస్థితుల కారణంగా చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలను కలెక్టర్ పూల్ ద్వారా జిల్లా యూనిట్ గా చేపట్టాలన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాదిన్నర కాలం గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీపై దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు.12వ పి.ఆర్.సి గడువు సమీపించి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పి అర్ సి కమిషన్ ఏర్పాటు చేయడంపై గాని,మధ్యంతర భృతి ప్రకటించడంలో గాని ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలోని 11వ పి.ఆర్.సి బకాయిలు,డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లుల పెండింగ్ తదితరాల చెల్లింపులపై కనీస స్పందన కరువైందన్నారు. పదవీ విరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, హాఫ్ పే లీవ్ ఎన్కాష్మెంట్, జిఐఎస్ ఫైనల్ పేమెంట్ తదితర చెల్లింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సి పి ఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలన్న డిమాండ్ ను అటక పైకి ఎక్కించారన్నారు. సమగ్ర శిక్షలోని కేజీబీవీలు,ఎంఈఓ ఆఫీసుల యందు,హైస్కూల్లో యందు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను 2003 డీఎస్సీ వారికి వర్తింప చేయాలన్నారు.

వెంటనే పై సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టకపోతే ఈ నెల ఏడవ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలోని ధర్నా చౌక్ నందు భారీ ఎత్తున ధర్నా చేపట్టుతామన్నారు.

ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ప్రాంత ఫ్యాప్టో నాయకులు చంద్రహాస్ రెడ్డి,వివి కృష్ణారెడ్డి, కే.ప్రసాద్,రాంభూపాల్ రెడ్డి, ఈ.బాలజోజి, కే కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, శేఖర్ బాబు, పుల్లారెడ్డి,బాలరాజు వాకా చంద్రశేఖర్, రవీంద్రబాబు, పుల్లయ్య, వెంకటరెడ్డి, శ్రీనివాసులు జయరామిరెడ్డి, సిద్ధారెడ్డి, నారాయణ, ఈశ్వర రావు,కె.చెన్నకృష్ణ తదితర ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్వాగతం పలికిన మాజీ పట్టణ అధ్యక్షుడు

### జెండా ఊపిన సాగనంపిన వెంకటరామిరెడ్డి, సీఐ సీతారామరెడ్డిలు

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంటుకు వెళ్తు న్న కడప క్రికెట్ జట్టు ను పులివెందుల తెలుగు దేశం నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, పులివెందుల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాంరెడ్డి, ప్రముఖ ఫిజియో థెరపీ డాక్టర్ వెంకట సాయి కిషోర్ ,టీడీపీ నాయకు లు గంగాధర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులపాటు అనంత పురం ఆర్ డి టి స్టేడియంలో జరగనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లా నుంచి వెళ్తున్న జర్నలిస్టుల క్రికెట్ టీం ను వారు శుభాకాంక్షలు తెలిపి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. టోర్న మెంట్ గుంటూరులో జరగగా ఉమ్మడి కడప జిల్లా జట్టు విజేతగా నిలిచింది మరొకసారి విజేతగా నిలవాలని వారు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ,కెప్టెన్ రమణారెడ్డి, క్రీడా జర్నలిస్టులు భాస్కర్ రెడ్డి,శేషు,షరీఫ్ పటాన్,మురళి , సురే ష్ ,అరుణ్ తో పాటు పులివెందుల జర్నలిస్టులు రమేష్, చంద్రమోహన్ రెడ్డి,వివేక్,జయరామకృష్ణా రెడ్డి ,కృష్ణ కుమార్, గంగిరెడ్డి, జగన్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

### రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి


### జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

ప్రజాభూమి,పులివెందుల

ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వమని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ఇన్చార్జ్ మంత్రి సవిత రెడ్డి అన్నారు.శనివారం పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ముందుగా పూలంగళ్ల సర్కిల్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహాని కి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆయన సతీమ ణి జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డిని ఆటోలో కూర్చోబె ట్టుకొని సొంతంగా ఆటో తోలుకుంటూ ఆర్డిఓ కార్యాలయం వరకు వెళ్లారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభి వృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తుందని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా సొంత వాహనం కలిగిన ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 2,90,669 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్క రికి రూ.15,000 చొప్పున రూ.436 కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు కడప జిల్లా లో 11456లబ్ధిదారుల ఖాతాల్లో దాదాపు రూ.17,18 ,40,000 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడకు



వెళ్లినా ప్రయాణీకులు ముందుగా ఆధారపడేది ఆటోలపైనే అని మంత్రి అన్నారు. బస్సులు సైతం వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఆటోలు వెళ్తూ ప్రయాణీకులకు సేవలు అందిస్తున్నాయన్నారు. పగలు, రాత్రి కష్టపడుతూ స్వయం కృషితో ఎదిగిన ఆటో డ్రైవ ర్లకు మంత్రి అభినందనలు తెలిపారు.అనంతరం పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడుతూఎన్నికల్లో ఇవ్వని హామీని కూడా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసినప్పుడు తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆటోడ్రైవర్లు ప్రభు త్వానికి విన్నవించారని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. గుంటూ రు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాల న్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారా న్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలను కోరారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాగుండే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నా రన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడ్డా యన్నారు. తద్వారా వాహన యజమానులకు మరమ్మత్తుల ఖర్చులు తగ్గాయన్నారు. ఆటో డ్రైవర్లపై భారం పడకుండా గ్రీన్ ట్యాక్స్ తగ్గించా మన్నారు. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీవో అధికారుల నుండి ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావా లన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మెగా చెక్కు ను మంత్రి సవిత, బీటెక్ రవి, జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్,జిల్లా ఎస్పీ, నిచికేత్ విశ్వనాథ్, శశిభూషణ్ రెడ్డి లు అందజేశారు. అంతకు ముందుగా పులివెందులకు మొట్టమొద టిసారి ఎస్పీ రావడంతో డిఎస్పి మురళి నాయక్ , అర్బన్ సీఐ సీతా రామిరె ఒడ్డి, సిఐ రమణ,లు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్ర మంలో మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామి రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్న రెడ్డి ప్రసాద్రెడ్డి, మహబూ బ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, పేర్ల శేషారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గద్దంఅమర్, టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వారికి కఠిన శిక్ష విధించాలి



ప్రజా భూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని వెదురు కుప్పం మండలం దేవాలయం పేటలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వారిపై కఠిన శిక్ష విధించాలని మాల మహానాడు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవల దాసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు .దోషుల ను తక్షణమే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించడం అంటే ఆయన చూపిన మార్గాన్నిఅడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో ఆర్థిక సహాయంతో విగ్రహం ఏర్పాటు చేసుకున్నారని ఆయన తెలిపేరు.విగ్రహాన్ని ధ్వం సం చేయడం దళిసమాజానికి తీవ్ర ఆవేదనని కలిగించింది. ఇలాంటి వారికి కఠినమైన శిక్ష విధించి నట్లయితే మరొక ప్రాంతంలో మరొకరు ఇదేవిధంగా చేస్తూ విగ్రహాలను లేకుండా నిర్మూలించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్, ఎస్పీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం ...

### - ఆటో డ్రైవర్లకు చంద్రన్న దసరా కానుక

### - మండల అధ్యక్షులు పి. యుగంధర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి : వరదయ్యపాలెం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని, దసరా పండుగ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కానుకను అందజేస్తోందని తెదేపా వరదయ్యపాలెం మండల అధ్యక్షులు పి. యుగంధర్ రెడ్డి తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవ పథకం క్రింద ఆటో రిక్షా, మాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.15,000 చొప్పున నేరుగా జమ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఇటు సంక్షేమ పథకాలు, అటు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రయాణాన్ని దిశా నిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఎన్నికల హామీలను అమలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు శ్రీశక్తి పథకం ద్వారా ఆదాయం తగ్గిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని చెప్పారు. అంతేకాకుండా, రూ.20,000 ఉన్న గ్రీన్ ట్యాక్స్ను రూ.3,000కు తగ్గించడం ప్రభుత్వం చేసిన మరో గొప్ప నిర్ణయమని అన్నారు. ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయం వాహన మరమ్మతులు, కుటుంబ అవసరాలు, ఇతర ఖర్చులకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు

## దళిత ఆత్మగౌరవంపై దాడి...

### - దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహం దహనం ఘటనపై బొప్పన తిలక్ బాబు ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో దళితుల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటనపై రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే అమానుష చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి దారుణానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తిలక్ బాబు విమర్శించారు. దళితులపై, అంబేద్కర్ పై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, దోషులను బహిర్గతం చేసి కఠిన శిక్షలు విధించాలని ఆయన కోరారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని తిలక్ బాబు హెచ్చరించారు.

## అంబేడ్కర్ విగ్రహ దహనం దళిత ఆత్మగౌరవంపై దాడి

### - అంబేద్కర్ విగ్రహ ధ్వంసం పై మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అక్కరపాక ప్రభాకర్ ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం :

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం వైఎస్సార్సీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అక్కరపాక ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం విగ్రహ ధ్వంసం కాదు... దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి'' అని పేర్కొన్నారు. గ్రామస్థులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పదేపదే చోటు చేసుకోవడం బాధాకరమని, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి యథాతథంగా పునఃస్థాపించాలని అక్కరపాక ప్రభాకర్ కోరారు.

# ఆటో డ్రైవర్ సేవలో కూటమి ప్రభుత్వం

- జిల్లా వ్యాప్తంగా 14,375 ఆటో డ్రైవర్లకు రూ.21,56,25,000/- ల లబ్ధి
- రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షలమంది ఆటో డ్రైవర్లకు 435 కోట్ల లబ్ధి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి:

ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం వర్చువల్ ద్వారా వీక్షణకు తిరుపతి కచ్చపి ఆడిటోరియం లో ఏర్పాటు చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాలోని లబ్ధిదారులు పాల్గొన్నారు. ఒక్కో డ్రైవర్ కు 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ? 21,56,25,000/- ల లబ్ది. ఈ పథకం ద్వారా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షలమంది డ్రైవర్లకు 435 కోట్ల రూపాయలు అందిస్తుందనన్నారు. గత వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో రూ. పదివేలు మాత్రమే ఇవ్వగా తమ ప్రభుత్వం 15000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందనన్నారు. జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తుందనన్నారు. జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ పదివేలు ఇస్తూనే ఫైన్ ల ద్వారా 20000 రూపాయలు దోపిడీ చేసిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్ పై ఏడాదికి 36 వేల రూపాయల భారం మోపిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై విపరీతంగా చలాన్లు రాసి వేధించారన్నారు. రోడ్డు టాక్సు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్ టాక్సు, గ్రీన్ టాక్స్ లు లేవన్నారు. కార్మికుల కర్షకుల పక్షపాత ప్రభుత్వం నేడు రాష్ట్రంలో పరిపాలన సాగిస్తుందన్నారు. 16 నెలల్లో 16 పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పెన్షన్ల పెంపు, డీఎస్సీ ప్రకటన, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలపై తొలి సంతకం చేశారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాల అమలు గురించి తెలిపాం. సలహాలు, సూచనలు స్వీకరించామన్నారు. అర్హులందరికీ ఆటోడ్రైవర్ సేవలో పథకం వర్తింపచేస్తామన్నారు. 2014 సంవత్సరంలో లైఫ్ టాక్స్ ఎత్తివేసి ఆటోడ్రైవర్ లకు మేలు చేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అన్నారు. ఆగస్టు15 న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ద్వారా ఏడు కోట్ల మంది మహిళలు ప్రయాణించారు. తద్వారా 300 కోట్ల రూపాయల లబ్ది కల్పించామన్నారు. 2019 లో వచ్చిన జగన్ ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ ఆపివేయడమే కాకుండా పెట్టుబడి దారులను రాష్ట్రంనుండి తరిమికొట్టారన్నారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించి అనేక పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. అద్భుతమైన రాజధానిగా అమరావతి నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి ప్రజలందరికీ తెలియజెప్పాలి.అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, రాష్ట్రయాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహా యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటి ఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఛైర్మన్ రుద్ర కోటి సదాశివం, రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, తిరుపతి మునిసిపాలిటీ డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బి.కృష్ణవేణి, ఆర్ టి ఓ మురళీమోహన్, వాహన యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు తదితరులు.

# స్టెతస్కోప్ వీడి... సమ్మె బాటలో పీహెచ్సీ వైద్యులు

- పీజీ కోటా తగ్గింపుపై ఆగ్రహం ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లలోనూ మొండిచేయి
- సోమవారం నుంచి ఓపీ బహిష్కరణ
- జిల్లాలో 58 పీహెచ్సీల్లో 130 మంది వైద్యులు పోరుబాటకు సిద్ధం
- విషజ్వరాల విజృంభణలో వైద్యుల సమ్మె ● పేదలకు చికిత్స భారమవుతుందన్న ఆందోళన

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) వైద్యులు సమ్మె సైరన్ మోగిస్తున్నారు. సర్వీస్ డాక్టర్లకు పీజీ కోటా తగ్గింపు, ప్రమోషన్లలో అన్యాయం, అలవెన్సుల సమస్యలపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 19న నోటీసులు ఇచ్చినా స్పందన రాకపోవడంతో సోమవారం (అక్టోబర్ 6) నుంచి అత్యవసర సేవలు మినహా ఓపీ విధులను బహిష్కరించేందుకు ఏపీ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ (ఏపీపీహెచ్సీడీఏ) నిర్ణయం తీసుకుంది. పిచ్చాటూరు మండలం, సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని పీహెచ్సీల్లోనూ ఈ సమ్మె ఉధృతంగా కొనసాగనుంది. జిల్లాలో మొత్తం 58 పీహెచ్సీల్లో సుమారు 130 మంది వైద్యులు సమ్మెలోకి దిగబోతున్నారు.





### పీజీ కోటా తగ్గింపే ప్రధాన కారణం

గతంలో పీహెచ్సీ వైద్యులకు పీజీ కోర్సుల్లో క్లినికల్ విభాగాల్లో 30 శాతం, నాన్ క్లినికల్ విభాగాల్లో 50 శాతం సీట్లు ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వం ఈ కోటాను తగ్గించి క్లినికల్ 15 శాతం, నాన్ క్లినికల్ 30 శాతం చేసింది. వైద్యుల ఆందోళనతో తిరిగి క్లినికల్ 20 శాతానికి పెంచినా తాజాగా మళ్లీ 15 శాతానికి తగ్గించారని ఏపీపీహెచ్సీడీఏ నేతలు ఆరోపిస్తున్నారు. అలాగే సీహెచ్సీల్లో పనిచేసే డాక్టర్లకు 3 4 ఏళ్లకే డిప్యూటీ సివిల్ సర్జన్ ప్రమోషన్ ఇస్తుంటే, పీహెచ్సీల్లో పని చేస్తున్న వైద్యులు 20 ఏళ్లుగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్థాయిలోనే మిగిలిపోతున్నారని అసోసియేషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

### విషజ్వరాల వేళలోనే సమ్మె

పస్తుత వర్షాకాలంలో అపారిశుద్ధ్య వాతావరణంతో టైఫాయిడ్, విషజ్వరాలు విజృంభిస్తున్న సమయంలో పీహెచ్సీ వైద్యుల సమ్మె సాధారణ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులు వదిలి పేదవర్గాలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పవని స్థానికులు అంటున్నారు.

వైద్యుల డిమాండ్లు

- సర్వీస్ వైద్యులకు పీజీ కోటా సీట్లు పునరుద్ధరించాలి
- టైమ్ బౌండ్ ప్రమోషన్లు కల్పించాలి
- గిరిజన ప్రాంతాల్లో పనిచేసేవారికి బేసిక్‌పై 50% అలవెన్స్ ఇవ్వాలి
- చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి రూ.5 వేలు అలవెన్స్ ఇవ్వాలి
- కౌన్సెలింగ్‌లో అర్బన్ అండ్ నేటివిటీ గడువును 6 ఏళ్ల నుంచి 5 ఏళ్లకు తగ్గించాలి

### విజయవాడలో దీక్షలు...

సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 3న విజయవాడలో రాహార దీక్షలు చేపట్టనున్నట్టు ఏపీపీహెచ్సీడీఏ నాయకులు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఖాదీ ఉత్సవ్ ప్రారంభం..



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం :

విదేశీ వస్తు బహిష్కరణ.. స్వదేశీ వస్తు ఆకర్షణ పేరిట దేశంలోచేతివృత్తుదారులను ఆదుకోవడంలో భాగంగా ఖాదీ ఉత్సవ్(ఖాదీ సంత) నామకరణతో దేశవ్యాప్తంగా నిర్వహించే బృహత్కర కార్యక్రమం భలే వింతగా ఆకట్టుకుంటుందని బిజెపి నేతల స్పష్టం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో త్యాగరాజ మండపంలో ప్రారంభమైన ఖాదీ సంత కార్యక్రమాన్ని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి ఎల్ మురుగన్ శుక్రవారం సందర్శించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏ కార్యక్రమం చేపట్టిన దేశ ప్రజలు ఆకట్టుకునే విధంగా ఆకర్షణీయంగా ఉంటుందని పొగడ్తలతో ముంచేత్తారు. స్వదేశీ వస్తువుల సక్రమ వినిమయంతోపాటు చేతివృత్తిదారులను ఆకట్టుకునే విధంగా ఈ ఖాదీ ఉత్సవ్ ఎంతో ఉపయుప్తంగా ఉన్నదని టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో భారత ప్రధాని నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ రైతు బాంధవుడు మోదీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వినూత్న రీతిలో చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బిజెపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం...

### - ప్రతి డ్రైవర్‌కి 15 వేల సహాయం

### - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా 3 కోట్లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం క్రింద శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 1883 మంది ఆటో డ్రైవర్లకు మొత్తం రూ.3 కోట్ల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఎన్నికల ముందు మహిళల కోసం ప్రారంభించిన శ్రీశక్తి ఉచిత బస్సు సేవతో పాటు, ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వార్షికంగా రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఊరందూరు నుంచి పానగల్ వరకు స్వయంగా ఆటో నడుపుకుంటూ వచ్చిన ఎమ్మెల్యే వెంట వందలాది ఆటోలు కదలికలో పాల్గొన్నాయి. ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుంతల రోడ్లు, గ్రీన్ ట్యాక్స్‌లతో ప్రజలను బాదేశారు. ఆటోలకు జరిగిన ప్రమాదాలు, ప్రాణనష్టాలు లెక్కేలేవు. ఇప్పుడు రాష్ట్ర సీఎం చంద్రబాబు బాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ నాయకత్వంలో భయంలేని పాలనలో ఆటో డ్రైవర్లు సౌకర్యంగా జీవిస్తున్నారు అని అన్నారు. ఎవరైనా ఆటో డ్రైవర్లను బెదిరించినా ఇబ్బంది పెట్టినా తాను అండగా ఉంటానని, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అంబేద్కర్ విగ్రహ దహనం ఘటనపై సత్యవేడులో ఆందోళన కార్యక్రమం

## రాజ్యాంగ హక్కులపై దాడి - అంబేద్కర్ విగ్రహాలకు గట్టి భద్రత కల్పించాలి

ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేడు:

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం ఒక ప్రకటనలో తెలియజేశారు. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య, సెక్రటరీ రాజా మాట్లాడుతూ జరిగిన సంఘటనకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెంటనే ప్రతి అంబేద్కర విగ్రహం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అంబేద్కర్ విగ్రహాలకు గట్టి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి అని పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు ముందే కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహ స్థలంపై అభ్యంతరాలు వ్యక్తం చేసి, తొలగించాలని హెచ్చరించారని వారు ప్రస్తావించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పదేపదే చోటు చేసుకోవడం ఆందోళనకరమని, డా. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి, నిందితులను శిక్షించడమే కాకుండా ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన దళితుల గౌరవాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్య



విలువలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్య తీసుకోకుండా వైసిపి పార్టీ నాయకుల మీద మాజీ మంత్రి నారాయణస్వామి మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అదే నిజమైతే నిష్పక్షపాతంగా విచారించి వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి గానీ ఎలాంటి ఆధారాలు లేకుండా నిందలు వేసి రాజకీయం చేసి సమస్యను పక్కదారి పట్టించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ రంగంలోకి దిగి సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఈ సంఘటనకు బాధ్యులుగా జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎస్పీకి సమన్లు జారీ చేసి పూర్తి విచారణ చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాణిక్యం గోవిందయ్య ఎంపీ రవి అరుణ్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి నందు జాతీయ సహకార సమావేశం నిర్వహణ

- వర్క్ షాప్ కు సంబంధించిన ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలి
- అక్టోబర్ 07 నుండి 09 వరకు జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్
- లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

అక్టోబర్ 07 నుండి 09 వరకు తిరుపతిలోని తాజ్ హొటల్ వేదికగా జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షావ్ నిర్వహణ జరగనున్నదని, ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి నందు జరగనున్న జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వారు నిర్వహిస్తున్న వర్క్ షాప్ పై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి.ఆర్.ఓ నరసింహులు, జిల్లా కో–ఆపరేటివ్ అధికారిణి శ్రీమతి లక్ష్మి లతో కలసి విధులు కేటాయించబడిన కమిటీలు, లైజన్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిలోని తాజ్ హొటల్ వేదికగా ఈ నెల 07 నుండి 09 వరకు జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్ నిర్వహణ జరగనున్నదని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబందిత



అధికారులను ఆదేశించారు. సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న వివిధ కార్యక్రమాల అమలు పై సమీక్షించడానికి త్రైమాసిక సమావేశం జరగనుందని, ఈ సమీక్ష సమావేశానికి జాతీయ సహకార మంత్రిత్వశాఖ సెక్రటరీ ఆశిష్ కుమార్ భుటాని ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్, ఆంధ్ర రాష్ట్రా ఐఏఎస్ లు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ కోఆపరేషన్ అండ్ మార్కెటింగ్ బి.రాజశేఖర్ ఐఏఎస్, సహకార కమిషనర్ ఏ.బాబు ఐఏఎస్ , సహకార శాఖ కార్యదర్శులు మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ లతో సహా అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి సహకార శాఖ సీనియర్ అధికారులు, కీలకమైన జాతీయ స్థాయి సహకార సంస్థల ప్రతినిధులు మరియు సహకార శాఖ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అధికారులు హాజరవుతారన్నారు.

కావున తాజ్ హొటల్ హాల్ నందు జరుగు ఈ కార్యక్రమానికి అవసరమైన సీటింగ్, స్టేజ్, ఏర్పాట్లు క్రమ పద్ధతిగా ఉండాలని, లైజన్ అధికారులు ఎయిర్పోర్ట్ నుండి అతిథులను స్వాగతించి వారు బస చేయు ప్రదేశాలకు జాగ్రత్తగా చేరుకునేలా చూడాలన్నారు. పోలీసు శాఖ వారు తాజ్ హొటల్ వద్ద బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. అతిథులకు తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనాలకు ఏర్పాట్లను సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. అలాగే బస చేయు హొటళ్ల వద్ద మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి, అంబులెన్స్ లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించిన లైజన్ అధికారులు వారి విధులను ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వర్క్ షాప్ పై తిరుపతి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఈ జూమ్ కాన్ఫెరెన్స్ లో ఆంధ్ర ప్రదేశ్ కో– ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఎం.డి శ్రీనాథ్ రెడ్డి, అడిషనల్ ఎస్.పి రవి మనోహరాచారి, ఆర్.డి.ఓ లు తిరుపతి, కాళహస్తి రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డి.డి సోషల్ వెల్ఫేర్ విక్రమ్ కుమార్ రెడ్డి, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులు, డి.పి.ఓ, డి.ఎస్.ఓ, టూరిజం ఆర్.డి, తహసీల్దార్లు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు కు అండగా కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ఆటో డ్రైవర్ ల సేవలో.. పేరిట మరో కొత్త పథకం ప్రారంభం
- 999 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.50 కోట్లు మెగా చెక్కు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు :

రాష్ట్రంలో 'ఆటో డ్రైవర్ ల సేవలో..అనే పథకం పేరిట ఆటో, క్యాబ్ డ్రైవర్ లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో..' పథకం ద్వారా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలకు రూ.15 వేలు చొప్పున నగదు జమ చేశారు పిచ్చాటూరులోని ఎంకెటి మహల్ లో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షించి, అనంతరం నియోజకవర్గంలో పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని ఈ పథకం ద్వారా నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు అందుకుంటుందని ఆయన కొనియాడారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో





డ్రైవర్ల కోసం కొత్త యాప్ ను ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గానికి చెందిన 999 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.1,49,85,000ల మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు అంతకు ముందు పిచ్చాటూరులోని శ్రీకాళహస్తి కూడలి నుండి ఎంకెటి కళ్యాణ మండపం వరకు నిర్వహించిన ఆటో ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆటో నడుపుతూ ముందుకు సాగగా ఎమ్మెల్యే ఆటోను అనుకరిస్తూ నియోజకవర్గంలోని ఆటోలన్నీ ర్యాలీగా కదలడం విశేషం. ఈ సందర్భంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఎమ్మెల్యేకు శాలువ కప్పి, గజ మాలతో ఘనంగా సత్కరించారు. చివరగా ఆటో డ్రైవర్లకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఎంపిడిఓ మహ్మద్ రఫీ, ఎస్.ఐ వెంకటేష్, తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం, ఏఎంసి మాజీ చైర్మన్ డి.ఇళంగోవన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సుమాంజలి, నియోజకవర్గంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆటో, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లు కు దసరా కానుక ప్రకటించిన కూటమి ప్రభుత్వం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం కేంద్రమైన చంద్రగిరి పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలోచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు వాహన మిత్ర కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామ్మోహన్, తాసిల్దార్ శివరామ సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు ను ఆదుకోవాలి ముందు చూపుతో దసరా నుండి ప్రతి సంవత్సరం 15,000 వేల రూపాయలను ఇస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.దానిలో భాగంగా శనివారం ఆటో వాహనదారులకు దసరా కానుక సందర్భంగా 15,000 వేల రూపాయలను వారి ఖాతాలలో జమ చేసిన కూటమి ప్రభుత్వం. ఎలక్షన్ సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా శనివారం ఆటో డ్రైవర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ సంఘాల నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ దహనం... ప్రజాస్వామ్య విలువలపై దాడి - డా. సమాధి నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం :



చిత్తూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత సిగ్గుచేటు, అమానవీయ చర్యగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డా. సమాధి నాగరాజు ఖండించారు. అంబేద్కర్ కేవలం అణచివేతకు గురైన వర్గాల నాయకుడు మాత్రమే కాదు, భారత రాజ్యాంగ నిర్మాత అని గుర్తుచేశారు. ఆయన విగ్రహాన్ని అపవిత్రం చేయడం అంటే భారత గణతంత్ర ఆత్మపై దాడి చేయడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "విగ్రహాన్ని తగలబెట్టిన జ్వాలలు అంబేద్కర్ ఆదర్శాలను తగలబెట్టలేవు. ఆయన చూపిన న్యాయం, సమానత్వం, సోదరభావ మార్గం భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అవుతుంది" అని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ మన దేశానికి ఇచ్చిన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సోదరభావ స్ఫూర్తిని కాపాడడంలో అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ విగ్రహాన్నీ దహనం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



చిత్తూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేయడం అత్యంత సిగ్గుచేటు అమానవీయ చర్యగా సిపిఐ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఒక ప్రకటనలో ఖండించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం అణిచివేతకు గురైన వర్గాల నాయకుడు మాత్రమే కాదు భారత రాజ్యాంగ నిర్మాత అని గుర్తు చేశారు ఆయన విగ్రహాన్ని అపవిత్రం చేయడం అంటే భారత గణతంత్ర ఆత్మపై దాడి చేయడమేనని పేర్కొన్నారు ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# చిల్లకూరు మండలంలో బగ్గు మన్న పాత కక్షలు

## - ముత్యాలపాడు గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

## - పలువురికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు





తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ముత్యాలపాడు దళితవాడలో శుక్రవారం అర్ధరాత్రి పాత కక్షలు బగ్గుమన్నాయి గ్రామస్తుల వివరాలు మేరకు ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు ఈ ఘర్షణలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి ఒకే కులానికి చెందిన వ్యక్తులు అయినప్పటికీ వారిలో ఏర్పడ్డ ఉప కులాల విభేదాలే ఈ ఘర్షణకు ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు గత రెండు సంవత్సరాలు క్రితం ఇదే వర్గీయుల మధ్య వివాదాలు చెల్లరేగడంతో గ్రామానికి చెందిన పెద్దలు ఇక మీదట వివాదాల సృష్టిస్తే రెండు లక్షల రూపాయల జరిమానా విధించబడుతుందని బాండ్ పేపర్ పై వ్రాసుకున్నప్పటికీ నిబంధనలు తుంగలో తొక్కి ఒకరిపై ఒకరు కర్రలతో రాళ్లతో ఘర్షణలకు పాల్పడడం గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇదే గ్రామంలో గత సంవత్సరం అక్టోబర్ 21న తేదీన రాజకీయ విభేదాలతో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే దీంతో ఆ గ్రామంలో గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు ఈ ఘటనపై చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పిఎసిఎస్ మాజీ చైర్మన్ వైఎస్సార్సీపీకి రాజీనామా

ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్ పార్టీని వీడారు.పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమేరకు వైయస్సార్సీపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి రాజీనామా లేఖను పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్న మధు యాదవ్ వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు.తెలుగు దేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను గూడూరులో కలిసి పుష్పగుచ్చం అందచేసి త్వరలో తమ అనుచరులతో తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.మండల కేంద్రంలో వైయస్ఆర్సీపీ శ్రేణులకు అందుబాటులో సేవలందించిన ఆయన తెలుగుదేశంలో చేరడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.ఆయన మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, కస్తూరయ్య, బాబు నాయుడు పాల్గొన్నారు.

# బోణుగుట్ట పై బజరంగ్ దళ్ పతాకం

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలోని గోకులాపురం గ్రామంలో సనాతన హిందూ సంస్కృతి పరిరక్షణకు, భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మికత చైతన్యం నింపేందుకు గ్రామ యువత నడుం బిగించింది. శనివారం గోకులాపురం బోణుగుట్ట పై ఆంజనేయ స్వామి పతాక ఆవిష్కరణ చేపట్టారు. ముందుగా వినాయక స్వామి ఆలయంలో ప్రథమ పూజతో ప్రారంభమై, భజన మేళం, పిల్లనగ్రోవి, మంగళ వాయిద్యాలు, నడుమ సంస్కృతి ఉపన్యాసాలతో, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాని ఊరేగింపుగా, గ్రామస్తులు, యువకులు బోణుగుట్ట పై పథకాన్ని రెపరెపలాడించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ యువత పాల్గొన్నారు.

# శ్రీరామనగర్ రోడ్డు చిన్నపాటి వర్షానికి చెరువుగా మారిన వీధి

- చిన్నపాటి వర్షం పడగానే రోడ్డు జలమయం
- కాలువలలేమితో ప్రజలు ఇబ్బందిలో అధికారులు నిర్లక్ష్యం కారణం?

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ రోటరీ క్లబ్ రోడ్డుపై కొద్దిపాటి వర్షం పడినా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మీద నీరు నిలిచి పోవడం, ఎటు చూసినా మురికినీరు నిలవడం వల్ల ఆ మార్గం ప్రజలకు, వాహనదారులకు భయానకంగా మారింది. వర్షం పడగానే రోడ్డంతా చెరువుగా మారిపోతుంది. కాలువలు లేకపోవడం వల్ల వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే నిలిచిపోతుంది.

**సమస్య కొత్తది కాదు పట్టించుకోని అధికారులు**

స్థానికులు చెబుతున్న దాని ప్రకారం, ఈ సమస్య కొత్తది కాదని, ఎన్నాళ్లుగానో ఇలాగే ఉందని, కానీ ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పంచాయతీ బోర్డు కాలంలోనూ, ప్రస్తుతం ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవ్వరూ స్పందించలేదని వాపోతున్నారు. ప్రతి వర్షం పడినప్పుడల్లా ఇళ్ల ముందు నీరు నిలిచి, పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**ప్రమాదాలకూ తావు...** : వాహనాలు జారిపడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్డు మీదే నీరు నిలవడంతో మేము రోజూ కష్టాలు పడుతున్నాం. చిన్నపిల్లలు స్కూల్‌కి వెళ్లాలంటే దారే లేదు. ఈ రోడ్డుపై నడవడం అంటే మట్టి, చెత్త, దుర్వాసన మధ్య ప్రయాణం చేయడం లాంటిదే," అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**ఫిర్యాదులు విస్మరించిన అధికారులు...**

కొందరు తాము అనేకసార్లు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినా, ఏ మార్పు రాలేదని వాపోతున్నారు. నగర అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, ఈ తరహా కాలనీల సమస్యలను మాత్రం విస్మరిస్తున్నారని మండిపడుతున్నారు.

**ప్రజల మాటలోనే వాస్తవం...:**ప్రతిసారి ఎన్నికలప్పుడు రోడ్డు సరిచేస్తామని, కాలువలు వేస్తామని హామీ ఇస్తారు. కానీ ఎన్నికలయ్యాక మమ్మల్ని గుర్తించరే అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంకనైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు

# వైభవోపేతంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయ పెరుమాళ్ స్వామి ఊరేగింపు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు :



మండల కేంద్రమైన పిచ్చాటూరు లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయ పెరుమాళ్ స్వామి ఊరేగింపు శనివారం సాయంత్రం వైభవోపేతంగా జరుగుతోంది. తమిళ పెరటాసి నెల మూడవ శనివారాన్ని పురస్కరించుకొని సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయ పెరుమాళ్ స్వామి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, బాణాసంచా శబ్దాలు నడుమ శ్రీ మలయ పెరుమాళ్ స్వామి ఊరేగింపు సాగింది. గ్రామ ప్రజలు స్వామి, అమ్మవార్లకు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు. శ్రీవారి ఊరేగింపు సందర్భంగా గోవింద మాల ధరించిన భక్తులు స్వామి వారి సేవలో తరించారు.

# ఎం బి యు లో ఘనంగా 2025 స్టూడెంట్స్ కాంగ్రెస్ కార్యక్రమం...!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



ఏ .రంగంపేట మోహన్ బాబు యూనివర్సిటీలో 2025 స్టూడెంట్స్ కాంగ్రెస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోహన్ బాబు యూనివర్సిటీ జాయింట్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ వి ఎస్ కే మూర్తి బలిజేపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మొదటిసారి మూడు ఐ ఈ ఈ ఈ సొసైటీలు ఒకే వేదికపై విద్యార్థులకు కొత్త అవకాశాలు అందిస్తున్నాయని, భవిష్యత్తులో ఏ ఐ డిజిటల్ టెక్నాలజీ ప్రాధాన్యం కీలకమని అన్నారు. ఉప కులపతి ప్రొఫెసర్ నాగ రాజ్ రామారావు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మానిటరింగ్, నెట్వర్క్ అవకాశాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ కళ్యాణ్ కుమార్ సేన్ (అమెరికా)మాట్లాడుతూ విద్యార్థులుబలమైన ఇంజనీరింగ్ పునాదులపై దృష్టి పెట్టాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో టిసిఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలా పెద్ది, డాక్టర్ రామకృష్ణ, పి బాల ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 05 నుండి 07వ తేదీ వరకు శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల/వాల్మీకిపురం



అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 05 నుండి 07వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు వేడుకగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అక్టోబర్ 04వ తేదీన అంకురార్పణ చేపట్టారు. 05వ తేదీన పవిత్ర ప్రతిష్ఠ, స్నపన తిరుమంజనం, 06వ తేదిన పవిత్ర సమర్పణ, 07వ తేదిన మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహిస్తారు. అనంతరం తిరుచ్చి వీధి ఉత్సవం చేపడుతారు. ఈ ఉత్సవాల సందర్భంగా పవిత్రోత్సవాల్లో పాల్గొన దలచిన భక్తులు ఒక టిక్కెట్టుకుగాను రూ.300/–లు చెల్లించాల్సి ఉంటుంది. ఒక టిక్కెట్టుకు ఇద్దరిని అనుమతిస్తారు.

**సంక్షిప్త సమాచారం :** పరమాత్ముని శాస్త్రోక్తముగా అర్చించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యము కాని పని. అజ్ఞానులమ్మైన, అశక్తులమ్మైన, అల్పజ్ఞులమ్మైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య –వార – మాస – పక్ష – నక్షత్ర – సంవత్సరములందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితము నివ్వదు. శ్రీపట్టాభిరామ స్వామి వారికి చేయు అర్చనాదోషములతో పాటు, అన్ని దోషములు నివారింపచేయునది, సర్వాభీష్టములను, అందించునది, యజ్ఞఫలమును ప్రసాదించునది, మన ఆత్మశరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము. తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరామ స్వామివారికి ఈ పవిత్రోత్సవసేవ అత్యంత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఉత్సవంలో అంకురార్పణం, యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట, విశేష హోమం, పవిత్ర సమర్పణ, వీధి ఉత్సవం, పూర్ణాహుతి అను వైదిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం...

## -మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–



ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని ఓజిలి టిడిపి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం పడనుందని వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని. మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు... ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు కోరారు.

# హత్యాయత్నం కేసులో లారెన్స్ అరెస్టు- సత్యవేడు ఎస్ఐ రామస్వామి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



సత్యవేడు పోలీస్ స్టేషన్లో నమోదైన హత్యాయత్నం కేసుకు సంబంధించి రెండో నిందితుడు లారెన్స్ను(30) స్థానిక పోలీస్ అధికారులు అరెస్టు చేశారు. శనివారం సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలో మాదర్పాకం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ నేపథ్యంలో పరార్లో ఉన్న లారెన్స్ను అదుపులో తీసుకున్నారు. దీంతో రెండో నిందితుడు లారెన్స్ స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ సదాశివంపై జరిగిన హత్యాయత్నం సంబంధించి సెప్టెంబర్ 20వ తేదీ కేసు నమోదు అయిందన్నారు. ఇందులో భాగంగానే మొదటి నిందితుడు సీమాన్ను ఇదివరకే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. అయితే రెండో నిందితుడు లారెన్స్ పరారైన నేపథ్యంలో దీనిపై గాలింపు చేపట్టామన్నారు. ఈ క్రమంలో శనివారం మాదర్పాకం క్రాస్ వద్ద రెండో నిందితుడు లారెన్స్ను అదుపులోకి తీసుకున్నామన్నారు. సత్యవేడు పట్టణం దళితవాడు చెందిన మొదటి నిందితుడు సీమానుకు రెండో నిందితుడు లారెన్స్ స్వయాన అన్న అన్నారు. నిందితుడు లారెన్స్ను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు. కాగా పుత్తూరు డి.ఎస్.పి ఆదేశాల మేరకు సీఐ మురళి నాయుడు సూచనల మేరకు హత్యాయత్నం కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశామన్నారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, రౌడీయిజానికి తావు లేదని సిఐ మురళి నాయుడు స్పష్టం చేశారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించే తోక జాడిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల చట్ట పరిధిలో చర్యలు తప్పవన్నారు. ఆకతాయిలు, రౌడీలు వంట ఇబ్బందులు ఎదురైతే ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని సీఐ మురళినాయుడు స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట

- తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య
- ఓజిలిలో ఆటోవాలాలా సంబరాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–



ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారని ఓజిలి టీడీపీ సీనియర్ నేత, తిరుపతి పార్లమెంటు టీడీపీ బీసీ కార్యవర్గ సభ్యులు పాడి. సుబ్బయ్య అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన ఓజిలి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయనతో కలిసి ఆటో డ్రైవర్లు సంబరాలు చేసుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ముమ్మడి సుధాకర్, రఫీ, నన్నూరు శ్రీనివాస రావు, ఆటో యూనియన్ నాయకులు మాభాషా, యుగంధర్, నజీర్, షాహుల్, ఇస్మాయిల్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోని ఢీకొన్న ట్రాక్టర్

- ప్రవేట్ కంపెనీ మహిళా కార్మికులకు తీవ్రగాయాలు
- ట్రాక్టర్ అతివేగమే ప్రమాదానికి కారణం అంటూ ఉన్న స్థానికులు
- సమాచారం అందించిన 2గంటలు గడిచిన సంఘటన స్థలానికి చేరుకొని 108 సిబ్బంది

ప్రజభూమి ప్రతినిధి –చిట్టమూరు

చిట్టమూరుమండల పరిధిలోని కుక్కపాలెం సమీపంలో ఆటోని ఢీకొన్న ట్రాక్టర్ ఆటోలో ప్రయాణిస్తున్న మహిళా కార్మికులకు తీవ్ర గాయాలు.వివరాల్లోకెళ్తే ఒక ప్రవేట్ కంపెనీ పనిచేస్తున్న మహిళ కార్మికులు విధులు ముగించుకొని తిపలపూడి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి ఆటోలో ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో అతివేగంతో వచ్చిన ట్రాక్టర్ వెనకనుంచి ఢీకొనడంతో ఆటో పల్టీలు కొట్టుకుంటూ పొలాల్లోకి దూసుకెల్లడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు 10 మంది మహిళా కార్మికులకు తీవ్ర గాయాలు అవడంతో గమనించిన స్థానికులు 108 కి సమాచారం ఇచ్చినప్పటికీ 108 సంఘటనా స్థలానికి చేరుకోకపోవడంతో స్థానికుల సహాయంతో క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం షాపుల బహిరంగ వేలం

## రు.21,71,000/- లు ఆదాయం

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం



తిరుపతి జిల్లా నాగలాపురం మండలం, సురుటుపల్లి గ్రామంలో వెలసి యుండు శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం నందు ఉన్న వివిధ షాపులు సీల్డ్ టెండర్ ద్వారా బహిరంగ వేలం ఆలయ కార్యనిర్వాహణాధికారిణి పి.లత అధ్వర్యంలో శనివారం జరిగింది. తిరుపతి గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి ఇ.మునిశేఖర్ వేలం పాటను పర్యవేక్షించారు. ఇందులో పువ్వులు, బిల్వం మొదలగునవి అమ్ము హక్కు రు.3,44,000/–లు, స్వామి అమ్మవార్ల లామినేషన్ ఫోటోలు విక్రయ హక్కు రూ 3,76,000/–లు, కార్ పార్కింగ్ రుసుము వసూలు చేసుకుని హక్కునకు రూ 10,96,000/–లు వేలంలో పాటదారులు దక్కించుకున్నారు. అదేవిధంగా కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను హక్కు రూ.44,000/–లకు, కూల్ డ్రింక్స్, టీ, బిస్కెట్, వగైరా అమ్ముకునే హక్కు రూ 2,10,000/–లు, ఇత్తడి పూజ సామాన్లు, స్వామి అమ్మవార్ల వస్త్రములు అమ్ముకొను హక్కుకు గాను రూ.1,0,000/–లు చొప్పున మొత్తం రు.21,71,000/– ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు. టెంకాయలు, పూజ సామాగ్రి అమ్ముకొను షాపు, పిల్లల ఆట వస్తువులు అమ్ముకొను షాపు, భక్తులు వదులు పాదరక్షలు భద్రపరుచుకొని రుసుము వసూలు చేసుకునే షాపులకు డిపాజిట్ చెల్లించుటకు ఏ ఒక్కరు ముందుకు రానందున సదరు షాపుల బహిరంగ వేలం వాయిదా వేసినట్లు ఆలయ అధికారిణి లతా తెలిపారు. షాపుల బహిరంగ వేలం వాయిదా తేదిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# వైభవంగా నందీశ్వరునికి శని మహాప్రదోష పూజలు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం




నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసి ఉన్న శ్రీ పల్లి కొండేశ్వర దేవస్థానం నందు శనివారం శని త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి, శ్రీ వాల్మీకేశ్వరునికి, శ్రీ మరగదాంబిక అమ్మవారికి ఏకకాలంలో అభిషేకాలు, అలంకరణలు, పూజలు జరిగాయి. భక్తులు సమర్పించిన పచ్చ గడ్డి, వివిధ రకాల పుష్పాలు, పండ్లు తో స్వామివారిని సుందరగా ముస్తాబు చేశారు. ఆలయ ఈవో లత ఆధ్వర్యంలో ప్రదోష నందీశ్వరునికి ధూప దీప నైవేద్యములు, మహాభారతులు అందించారు. భక్తులు భారీగా తరలివచ్చి పరిహార పూజలు చేసుకుని స్వామి అమ్మవారి అనుగ్రహం పొందారు. అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులు శివనామస్మరణ ఘోష మధ్య ఆలయ ప్రాంగణంలో మూడు ప్రదక్షిణలు తిరిగాయి. ఆలయంలో భక్తులకు ప్రసాదాలు వినియోగం చేశారు.

# కొత్తగుంట లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఉభయ కర్తలుగా వ్యవహరించిన మండల పార్టీ అధ్యక్షులు

ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండలం కొత్తగుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం అభిషేకాలు ప్రత్యేక అలంకరణ మధ్యాహ్నం అన్నదానం సాయంత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం రాత్రి గ్రామోత్సవం ప్రసాద వియోగం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ కిషోర్ నాయుడు కళ్యాణం రాయబారం ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం వాకాటి రమణయ్య శేషమ్మ, వారి కుమారులు సుమారు 400 మందికి అన్నదానం చేశారు. అభిషేకాలు ప్రత్యేక హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిఎం సంఖ్యతో భూమిని సులభంగా గుర్తించవచ్చు

## -భూ రీసర్వే అవగాహన సదస్సులో సర్వే డిటి త్యాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి– సత్యవేడు:

సర్వే నంబర్ తో ప్రజలకు సమస్యలు రాకుండా ప్రస్తుతం కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియ ద్వారా పాత భూ సర్వే నంబర్లను తొలగించి వాటి స్థానంలో ఎల్పిఎం సంఖ్యతో భూమిని సులభంగా గుర్తించవచ్చు అని సత్యవేడు సర్వే డిటి త్యాగరాజు తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో భూ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భూరీసర్వేపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే డిటి త్యాగరాజు మాట్లాడుతూ భూ రీసర్వే ప్రక్రియ ద్వారా భూమిని సులభంగా గుర్తించడంలో సులభతరం అవుతుందన్నారు. భూమి రికార్డులను పరిశీలించడంలో సమయం తాగుతుందన్నారు. భూమిని సులభంగా గుర్తించడంలో ఎల్పిఎం సంఖ్య సహాయపడుతుందనన్నారు. ప్రస్తుతం ఉన్న పాత సర్వే నెంబర్లను తొలగించి ఎల్పిఎం సంఖ్యలను ప్రవేశపెట్టడం ద్వారా భూమి రికార్డులను ఆధునికరిస్తున్నామన్నారు. భూమి యొక్క ఎల్పిఎం నంబర్ను తెలుసుకోవడానికి మీ భూమి పోర్టల్‌ను సందర్శించుకోవచ్చునన్నారు. దీంతోపాటు ఆధార్ నెంబర్ను నమోదు చేస్తే ఎల్పిఎం నంబర్ను కూడా తెలుసుకోవచ్చన్నారు. అందువల్ల భూ రిసర్వే పారదర్శకంగా నిర్వహించాలంటే రైతులు సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో రీసర్వే బృందం వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి సరిహద్దుల్లో ఏదైనా తేడా వస్తే అక్కడికక్కడే పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ భూ సరిహద్దు వివాదం తేలనప్పుడు ఇరువురు భూములను ఉమ్మడి ఖాతాలో ఉంచడం జరుగుతుందన్నారు. దానివల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇదే గాక ఒక భూమిపై రికార్డు ఒకరికి,అనుభవం మరొకరికి ఉంటే వాటిని కూడా రైతులు ఇరువురు అంగీకారంతోనే పరిష్కరిస్తామన్నారు. తదనంతరం తన భూముల వివాదంపై పలుమార్లు వినతుల సమర్పించిన పరిష్కారం కాలేదంటూ బిజెపి నాయకుడు




వెంకటేశ్వర్లు డిటి త్యాగరాజుకు విన్నవించారు. కాగా సత్యవేడు రెవెన్యూ పరిధిలో 872 ఎకరాలు భూములను రీసర్వే చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి భూమిని సర్వే చేసి హద్దులను సరి చూడనున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మోహన్ కృష్ణ, వీఆర్వోలు వినోద్ కుమార్, త్రివేణి, సుధ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ ను రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవద్దు

- విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకురావాలి
- సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- దేవళం పేటలో పర్యటించి, రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం మంచిది కాదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ హితవు పలికారు. విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకొచ్చి, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని వారి సూచించారు. శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, దేవళం పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వెదురు కుప్పం మండల అధ్యక్షులు లోక నాథ రెడ్డి, యాదవసాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మాజీ ఎం.పి.పి.మోహా



న్ మురళీ కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలతో కలిసి దేవళం పేటలో పర్యటించారు. ముందుగా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని అన్నారు. ప్రపంచ దేశాలలో ఆయనకున్న కీర్తి ప్రతిష్టలు అనన్య సామాన్యమన్నారు. ఆ మహోన్నత వ్యక్తి విగ్రహానికి నిప్పు పెట్టడం దురదృష్టకరమన్నారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వెంటనే స్పందించి, కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో సామరస్యతను దెబ్బతీయడానికి కొందరు చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ కూడా ఇలాంటి సంఘటనలను తీవ్రంగా పరిగణించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ .రాజన్ మాట్లాడుతూ సమాజంలో అలజడులు సృష్టించేందుకే వైకాపా నాయకులు మహానుభావుడు అంబేద్కర్ను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్య బట్టారు. వారి వ్యూహం ఫలించలేదని, ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసునన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి నేతలకు గుణపాఠం తప్పదు అన్నారు.

# తిరుచానూరులో అక్రమ కట్టడాల కలకలం...

- ముడుపుల ముసుగులో తుడా అధికారులు?
- నిబంధనల్ని పక్కన పెట్టి లంచాల మాయాజాలం?
- ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి అనుమతికి మించి ఎనిమిది అంతస్తులు!
- తుడా మౌనం వెనుక కోట్ల రూపాయల ముడుపుల వ్యవహారం?
- ఎనిమిది అంతస్తుల విపరీతం కథనం రెండవ భాగం కొనసాగింపు....


ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
ఎనిమిది అంతస్తుల విపరీతం

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరులో అనుమతి మించి ఎనిమిది అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతుండగా, టుడా అధికారులు మాత్రం కనీస చర్యలు తీసుకోకపోవడం కలకలం రేపుతోంది. అనుమతి కేవలం ఆరు అంతస్తులకే ఇవ్వగా, ప్రభావవంతుల వెన్నుపోటుతో రెండు అంతస్తులు అదనంగా నిర్మిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, లంచాల కోసం నిబంధనలను పక్కన పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల మౌనం వెనుక భారీ ముడుపుల లావాదేవీలు దాగి ఉన్నాయన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి..

**అనుమతికి మించి నిర్మాణం**

తుడా అధికారులు నిజంగా కఠినంగా ఉంటే ఆరు అంతస్తులకే పనులు ఆగిపోయేవి. కానీ ఇప్పుడు ఎనిమిదో అంతస్తు కూడా కడుతున్నారు. స్పష్టంగా ముడుపుల లావాదేవీలు జరిగాయి. కోట్ల రూపాయల డీల్ వల్లే ఇంత పెద్ద ఎత్తుగడ సాధ్యమైంది అని స్థానికులు చెపుతున్నారు

**అధికారుల మౌనం ...**
**అనుమానాలకు తావు**

ఈ అంశంపై అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాసు మాట్లాడుతూ మేము ఆరో అంతస్తు వద్దే నోటీసు ఇచ్చాం అని మాత్రమే చెప్పారు. కానీ నిర్మాణం మాత్రం వేగంగా కొనసాగుతూనే ఉంది. ప్రణాళికాధికారి దేవికుమారి ఫోన్‌లో స్పందిస్తూ – "నేను సెలవులో ఉన్నాను అంటూ తప్పించుకున్నారు.

తుడా వైస్ చైర్మన్, కమిషనర్ స్థాయి అధికారులు కూడా స్పందించకపోవడంతో ఈ





వ్యవహారం వెనుక భారీ ముడుపుల ముసుగు దాగి ఉందన్న అనుమానం మరింత బలపడుతోంది.

**ప్రజల ఆవేదన...**

లంచం తీసుకోకపోతే అధికారులు ఇంత మౌనం వహించరు. మాకు తెలిసినంత వరకు కోట్ల రూపాయల ముడుపులు జరిగాయి. లేనిపక్షంలో ఎవరు ఇంత ధైర్యం చేసి రెండు అంతస్తులు అదనంగా కట్టగలరు?.అని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అగ్నిమాపక భద్రత లేదు, బయటపడే మార్గం లేదు. ప్రమాదం జరిగితే మా ప్రాణాలకు ఎవరూ హామీ ఇవ్వరు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


**ప్రజాభూమి ప్రశ్నలు...**

- ఎనిమిది అంతస్తుల అక్రమ నిర్మాణానికి అనుమతి లేకపోయినా, ఎందుకు ఆపడం లేదు తుడా అధికారులు?
- ప్లానింగ్ అధికారి దేవికుమారి, అసిస్టెంట్ అధికారి వాసు మౌనం వెనుక ముడుపుల ప్రభావమేనా?
- తుడా ఉన్నతాధికారులు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?
- తిరుచానూరులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు మామూలైపోతున్నాయా?

**అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలి.**

ముడుపులు తీసుకున్న తుడా అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణ జరగాలి. ప్రజల ప్రాణాలను కాపాడటానికి అగ్నిమాపక భద్రత, నిర్మాణ భద్రత నిబంధనలు కఠినంగా అమలు చేయాలి. నిన్న వెలుగులోకి వచ్చిన అక్రమ కట్టడాల తుఫాన్ తర్వాత, ఇవాళ ముడుపుల ముసుగుతో బయటపడుతున్న నిర్లక్ష్యం తిరుచానూరులో ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తోంది.

# నిత్యాన్నదానానికి విరాళం



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన నిత్యాన్నదాన పథకానికి బెంగళూరు శ్రీ ముక్తేశ్వర్ నాగరాణి సుముఖ్ దంపతులు రూ.1,00,116/– ను విరాళంగా సమర్పించారు. వారి భక్తి భావానికి గుర్తుగా ఆలయ అధికారులు అంతరాలయ దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు చేశారు.

# కొడవలూరు దామోదర్ రెడ్డి కి వాకాడు క్రైస్తవుల ఘన సత్కారం

## - ఎస్ ఈసి మెంబర్‌గా నియామకంపై హర్షం వ్యక్తం చేసిన సంఘం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు :



వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఈ సి మెంబర్‌గా నియమితులైన కొడవలూరు దామోదర్ రెడ్డిని వాకాడు ప్రాంత క్రైస్తవ సంఘం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు దామోదర్ రెడ్డికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాకాడు క్రైస్తవ సంఘం నాయకులు, క్రైస్తవ సహోదరులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.3.60 కోట్లు జమ

## నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి – గూడూరు టౌన్ :

గూడూరు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ పథకం కింద మొత్తం రూ.3.60 కోట్లు డ్రైవర్ల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్టు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు.ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం భాగంగా చిలుకూరు జాతీయ రహదారి జంక్షన్ నుండి ఆదిశంకర యూనివర్సిటీ వరకు ఎమ్మెల్యే సునీల్ కుమార్, బీజేపీ–జనసేన నాయకులు ఆటోల్లో ప్రయాణించారు. అనంతరం ఆదిశంకర యూనివర్సిటీలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోకుండా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. ఎన్నికలకు ముందు హామీ ఇవ్వకపోయినా, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం అని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ఇటీవల టీచర్ పోస్టుల భర్తీ పూర్తయిందని, త్వరలో కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ కానున్నాయని తెలిపారు..సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు అందిస్తున్న ఆర్థిక సాయం వారి కుటుంబాల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులై ఉండి సహాయం అందని వారు సచివాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, బాలకృష్ణ నాయుడు, తీగల చంద్రశేఖర్, కిషోర్ నాయుడు, పట్టాభిరెడ్డి, మనోజ్ రెడ్డి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు అభ్యున్నతికి కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉంది- ఎమ్మెల్యే నెలవల

## - పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి శేషాసాయి కళ్యాణ మండపం వరకు ఆటో డ్రైవర్లతో భారీ ర్యాలీ

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట



ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్ల కళ్లల్లో ఆనందం చూడటం కోసం మన ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా ఆటో డ్రైవర్ల ఖాతాలోకి నగదు జమ చేసారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ప్రారంభం సందర్భంగా కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు సూళ్లూరుపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఆటో డ్రైవర్ తో కలిసి పట్టణ సమీపంలోని శేషా సాయి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో,క్యాబ్,ట్యాక్సీ డ్రైవర్లకు 1927 మంది లబ్ధిదారులకు సుమారు 2 కోట్ల 89 లక్షల రూపాయలు ఖాతాల్లోకి జమ చేశారని ఆమె తెలిపారు. ఆటో డ్రైవర్ల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడమే కాకుండా, ఎలాంటి హామీ ఇవ్వని ఈ పథకంని కూడా విజయవంతంగా నిర్వహించిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ టిటిడి బోర్డు మెంబర్ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మాయ్, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ సుధాకర్ రెడ్డి, దొరవారిసత్రం మండల సీనియర్ నాయకుడు మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నియోజకవర్గం కూటమి నాయకులు అధికారులు ఆటో డ్రైవర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

ఆదివారం , 5 అక్టోబర్, 2025


## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్రలో రామచంద్రపురాని అవార్డుల పంట

### ఆర్టీసీ బస్ స్టాండ్ కి జిల్లా స్వచ్ఛ అవార్డు.మున్సిపాలిటీలోనూ పలువురుకి అవార్డులు






ప్రజాభూమి,రామచంద్రపురం.

స్వచ్ఛ ఆంధ్రా %-% స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో 49 అవార్డులు దక్కాయి.జిల్లా స్థాయిలో 16 కేటగిరీల్లో 49 అవార్డులుకు గాను రామచంద్రపురం నియోజకవర్గంలో కె.గంవరం, రామచంద్రపురం మండలాలు తోపాటు రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిది అవార్డులు దక్కాయి. ఈ మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా . ఆర్.మహేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.రాష్ట్ర స్థాయిలో 1 అవార్డు, జిల్లా స్థాయిలో 49 అవార్డులు సాధించడంలో “టీం డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ” జిల్లా ప్రజా ప్రతినిధుల, అధికారుల, సిబ్బంది, ప్రజల కృషికి నిదర్శనం అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాకి వచ్చిన గుర్తింపు లో భాగస్వామ్యం అయిన ప్రతి వ్యక్తి, సంస్థ, గ్రామం, పాఠశాల, ఆసుపత్రి , స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, అందరి భాగస్వామ్యంకు నిదర్శనం అన్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతోందని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు .స్వచ్ఛ గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డు ఆత్రేయపురం మండలం లోల్ల గ్రామ పంచాయతీకి దక్కింది. జిల్లా స్థాయిలో అవార్డులు ఉత్తమ స్వచ్ఛత హరిత అంబాసిడర్లుగా కే గంగవరం మండలం గంగేరు గ్రామపంచాయతీ చెందినఉంద్రాజవరపు మారేష్,కు దక్కింది ఉత్తమ స్వచ్ఛత యోధులులో రామచంద్రపురం మునిసిపాలిటి కి చెందిన పబ్లిక్ హెల్త్ వర్కర్ వడ్డాది సత్తిబాబు ,స్వచ్ఛ బస్ స్టేషన్లులో భాగంగా రామచంద్రపురం బస్ స్టాండ్ కి జిల్లా స్థాయిలో అవార్డు దక్కింది.అలాగే స్వచ్ఛ రైతు బజార్లుకి సంబంధించిన రామచంద్రపురం రైతు బజార్,స్వచ్ఛ పాఠశాలల్లో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ జి ఎం పి ఎల్ చింతపల్లి సూరన్న నగర్ ల్లో గల పాఠశాలకు,రామచంద్రపురం స్వచ్ఛ ఎస్ ఎల్ ఎఫ్ ఎస్ ల్లో బాగంగా రామచంద్రపురం కొత్త హరిజన పేటకు చెందిన బాను, అలాగే అంకం వారి స్ట్రీట్ కి చెందిన ఐశ్వర్యలకు ఈ అవార్డులు దక్కాయి.స్వచ్ఛ గ్రామం సంస్థలకు గాను రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామలకు ఈ అవార్డులు దక్కాయి . దీంతో రామచంద్రపురం నియోజవర్గంలో అవార్డులు దక్కిన ప్రతి ఒక్కరికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఫోటోగ్రాఫర్ సత్య ప్రసాద్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

### అండగా నిలిచిన ఫోటోగ్రాఫర్స్ యూనియన్.

### చెక్, ఆర్థిక సహాయం ఇచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




కొత్తపేట – కష్టాల్లో ఉన్న తమ తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అండగా నిలిచి, జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ గొప్ప మనసు చాటుకున్నారు. కొత్తపేట మండలం, వాడపాలెం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సత్య ప్రసాద్ కుటుంబానికి యూనియన్ తరపున ప్రకటించిన రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని సత్య ప్రసాద్ ఇంటి వద్ద కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు, సత్య ప్రసాద్ కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందించారు. అంతేకాకుండా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనవంతు సాయంగా రూ.20 వేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఒకరికొకరు సంఘీభావంతో నిలబడటం గొప్ప మానవత్వమని, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తమ తోటి కుటుంబానికి చేసిన ఈ ఆర్థిక సహాయం ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు. జిల్లాలోని ఫోటోగ్రాఫర్స్ అందరూ తమ వంతు సహాయంగా ఇచ్చిన విరాళాలతో ఈ మొత్తం సమకూరింది. ఈ సందర్భంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ప్రెసిడెంట్ సురేష్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జిల్లా సెక్రటరీ దొరబాబు, కొత్తపేట సెక్రటరీ శ్రీను, మెంబర్ రాజు, అంబాజీపేట ప్రెసిడెంట్ రమణమూర్తి, ముమ్మిడివరం ప్రెసిడెంట్ రాజేష్ , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### థాంక్యూ సీఎం సార్ అంటూ నినదించిన ఆటో డ్రైవర్లు

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను మంత్రి దుర్గేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం డ్రైవర్లకు ఖాకీ దుస్తులు పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం డబ్బులు రూ. 15000 తమ బ్యాంకు ఖాతాలకి జమ అయ్యాయని సెల్ ఫోన్ కి వచ్చిన మెసేజ్ ను మంత్రి కందుల దుర్గేష్ కు చూపించి ఆటో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేసారు.థాంక్యూ సీఎం సార్ అంటూ ఆటో డ్రైవర్లు నినదించారు.అంతకుముందు ఎమ్మెల్యే నసీర్ కార్యాలయానికి చేరుకున్న మంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ కార్యాలయానికి వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ తో ఎమ్మెల్యే నసీర్ స్థానిక నియోజకవర్గం సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గుంటూరు నగర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.



## శ్రమజీవులకు కూటమి చేయూత

### - ఆటో నడుపుతూ ఆటో డ్రైవర్ల ర్యాలీలో పాల్గొన్న ఎంపీ హరీష్

### - ఆటోడ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



స్వయం శక్తితో కష్టపడే శ్రమజీవులకు, ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రామచంద్రపురం వెల్ల బ్రిడ్జి వద్ద ప్రారంభమైన ఆటోల ర్యాలీలో ఎంపీ హరీష్ మాధుర్, ఆర్డీవో అఖిల, కూటమిపార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావులు ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీ హరీష్ కాఖి చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2, లక్షల 90 వేల 243 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 15 వేల చొప్పున రూ.435.36 కోట్లు జమ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టు కున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 7,709 లబ్ధిదారులకు రూ.11.56 కోట్లు, రామచంద్రపురం నియోజవర్గంలో 1151 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 10 వేల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపారు. మంత్రి తండ్రి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు పదివేలు చొప్పున మాత్రమే ఇచ్చిందని, కార్మికుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.ఏటా రూ.15 వేలు చొప్పున ఇస్తున్నారన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత లిస్తూ కొంతమంది ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ లు చెల్లించామన్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని ఆటో డ్రైవర్ల పిల్లలను దత్తత తీసుకొని చదివించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసరం అయితే కార్పొరేట్ వైద్యం కూడా అందించేలా కృషి చేస్తున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎలక్ట్రానిక్ ఆటోలు కూడా సబ్సిడీపై ఇచ్చేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాలవల్ల ఆటో డ్రైవర్లకు 15 వేలు అందకపోతే అధికారులు లోపాలను సరిచేస్తారన్నారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రవాణా శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చదువుతో సంబంధం లేకుండా లైసెన్సులో పొందవచ్చని, ఆటో కార్మికులకు తమ శాఖ తరపున అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అధికారులు అవగాహన కల్పించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్ రాజు, ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్ మృత్యుంజయరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, నియోజకవర్గ ఇన్చార్జి కాకినాడ రామారావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, ఆయా మండలాల అధ్యక్షులు కొత్తపల్లి శీను బాబు, మేడిశెట్టి వెంకటరమణ, డాక్టర్ బాబు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఆటో యూనియన్ల సంఘ నాయకులు తదితరులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి 15 వేలు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, తమ సమస్యల పట్ల స్పందిస్తూ, అండగా నిలుస్తున్న మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

### అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాం.

### ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన, ఏపీ బీసీ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్డీవో పి. శ్రీకర్, ఆర్టీవో శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం నుండి సెయింట్ పాట్రిక్ స్కూల్ వరకు జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఆటో నడిపి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్ అన్నలకు రూ.436 కోట్ల లబ్ది చేకూరుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 7709 మంది డ్రైవర్లకు రూ.11,56,35,000 (అక్షరాల 11 కోట్ల 56 లక్షల 35 వేల రూపాయలు) లబ్ధి కలుగుతుందన్నారు. ఒక్క మన కొత్తపేట నియోజకవర్గంలోనే 1556 మందికి అక్షరాలా 2 కోట్ల 33 లక్షల 40వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి అప్పుల్ని మూటగట్టి మన నెత్తి మీద పెట్టి పోయినా, ఏమాత్రం చెదరకుండా బెదరకుండా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు హామీ ఇవ్వని పథకాలను సైతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చిందని, కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టకపోయినా స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా అనేక పనులు చేపట్టామని, గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవని, రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముందుగా రహదారి గుంతల సమస్య పరిష్కారానికి రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేశామన్నారు. అంతే కాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించామని, నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించామని తెలిపారు. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగిందని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, గుత్తుల రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో - లబ్ధిదారులకు రూ.4 కోట్లు 50 లక్షల ఆర్థిక సహాయం

### -సిఎమ్ ఆర్ ఎఫ్ సహాయంగా 40 మందికి రూ.35.61 లక్షల మంజూరు

### - ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 3 వేల మంది ఆటో డ్రైవర్లకు రూ.4 కోట్లు 50 లక్షల ఆర్థిక సహాయం అందించగా, రాజమండ్రి అర్బన్ పరిధిలో 8 వార్డులలో 510 మందికి, రూరల్‌లో 2011 మందికి, కడియం మండలంలో 479 మందికి ప్రయోజనం చేకూరిందని రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.స్థానిక మున్సిపల్ స్టేడియంలో శనివారం ఉదయం నిర్వహించిన ‘ఆటో డ్రైవర్ల సేవలో’ మరియు సిఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి మరియు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల జీవితాలను మెరుగుపర్చే దిశగా మేనిఫెస్టోలో లేనప్పటికీ ‘ఆటో డ్రైవర్ల సేవలో’ పథకాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎక్కడా ఆటోలపై ఫైన్లు వేయడం లేదని, గ్రీన్ టాక్స్‌ను 20 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలకు తగ్గించామని, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచకపోవడంతో పాటు మద్యం ధరలను కూడా తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. సిఎమ్ రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ ఎఫ్ ) కింద ఇప్పటి వరకు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ పరిధిలో 147 మంది లబ్ధిదారులకు రూ.1,88,91,144 మంజూరై, వైద్య సేవల కోసం కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ దఫాలో మరో 40 మందికి రూ.35,61,వేల ఆమోదించామని, అందులో భాగంగా ఏడుగురికి వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు రూ.5 లక్షల 98 వేల రూపాయల చెక్కులు అందజేశామని తెలిపారు. చెక్కులు అందుకున్న వారిలో జి. సత్యనారాయణ (?2.25 లక్షలు), ఎం. ఝాన్సీ భవాని (?45,వేల ), ఎస్కె. రాజియా సుల్తాన్ (?25,500), బి. దుర్గా గణేష్ (?30,500), జె. వీరబాబు (?41,వేల ), ఎస్. చంద్రబాబు (?1.7 లక్షలు), వి. గంగా (?62,వేల ) ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎస్. సరళ వందనం, ఎంపీడీవో లోలు కె.ఎస్. ఆర్మ్‌స్ట్రాంగ్, కె రమేష్, స్థానిక గోరంట్ల రవి కిరణ్, ఏఎంసీ చైర్మన్: మార్ని వాసుదేవ్, టూరిజం డైరెక్టర్: వాసిరెడ్డి రాంబాబు, మత్సెటి ప్రసాద్, మజ్జి పద్మ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత లభ్యం

### - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి - రవణా ఖర్చులకు రూ.10 వేలు



ప్రజాభూమి, వేంపల్లె

క్రీడలతో మానసిక ప్రశాంతత లభ్యమవుతుందని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి అన్నారు. శనివారం జర్నలిస్ట్ క్రీడాకారులకు రవాణా ఖర్చుల కోసం రూ. 10 వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతపురంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ పాల్గొని మంచి ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టిడిపి నాయకుడు డక్కారమేష్ పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శాశ్వత సభ్యత్వం కింద రూ.2,01,116/- వితరణ గావించారు. ఈ మేరకు శనివారం ఆలయ నిర్మాణం కోసం విశ్రాంత ఉద్యోగి సత్యనారాయణ, లక్ష్మి విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం అందించడం పట్ల అలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, నిమ్మకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా అమ్మవారి విగ్రహ నిమజ్జనం

### కాలబైరవస్వామి ఆలయంలో 9రోజుల పాటు పూజలందుకున్న దుర్గమ్మ



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని చక్రవర్తి థియేటర్ వద్ద గల కాలభైరవ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారి నిమజ్జనం ధర్మవరంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూజారి ధనుంజయ ఆచారి ఆలయంలో దుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నవరాత్రుల్లో ప్రతి రోజు విశేష పూజలు నిర్వహించారు. ధనలక్ష్మి అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శనివారం అమ్మవారి నిమజ్జన ప్రక్రియ వైభవంగా నిర్వహించారు. 9రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారిని ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. సంగమేశ్వరం నది వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని నిమజ్జనం చేశారు. దుర్గాదేవిని భక్తితో సాగనంపి, కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు కోసం పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ బృందం, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo APTEL/25/A2316,,. Cell : 9502116677

# ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం , 5 అక్టోబర్, 2025


## అంకంపాలెం గ్రామంలో గంగారాం చౌదరి తండ్రి ని పరామర్శించిన చిర్లజగ్గిరెడ్డి

**నిర్మాణంలో ఉన్న అంకంపాలెం కమ్మ కళ్యాణ మండపం పనులను పర్యవేక్షించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్.**



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - మండలంలోని అంకంపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్మ కళ్యాణ మండపం నిర్మాణ పనులను పర్యవేక్షించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్. పర్యవేక్షణ అనంతరం అంకంపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గారపాటి గంగారాం చౌదరి తండ్రి గారపాటి అబ్బులు చౌదరిని పరామర్శించారు. అనంతరం అంకంపాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి మీటింగ్ పెట్టి ప్రసంగించారు . అలాగే కరుటూరి నరేష్ అనే కార్యకర్త దేవినేని అవినాష్ కి ఆయన తండ్రి మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ నెహ్రూ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ జగదీశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య



ప్రజా భూమి, ఏలుగుమిల్లి

ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ని శనివారం నెల్లూరు జిల్లా విద్యార్థి స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య ,అలాగే పోలవరం తెలుగు మహిళ వల్లభనేని మంగతాయారు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిని పూలమాలతో సాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఇరువురూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కామవరపుకోటలో 8/ 9 తేదీల్లో మండల స్థాయిలో ఆటలు పోటీలు

ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఈనెల 8/ 9 తేదీల్లో మండల స్థాయి అండర్ 14,అండర్ 17 విభాగాల్లో ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు కామవరపుకోట మండలం కోఆర్డినేటర్ జి శ్యామలాదేవి పిడి తెలిపారు. మండలంలోని కామవరపుకోట జడ్పీ హైస్కూల్ ప్లస్ లో ఖో ఖో, చెస్, కబాడీ, బ్యాట్మెంటన్, యోగ, అథ్లెటిక్స్, సంబంధించిన విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారిణి క్రీడాకారులు పాల్గొనవచ్చు అని అన్నారు.ఈ పోటీలకు అండర్ 14 2012 /జనవరి 1/ తరువాత అండర్ 17 /2009/ జనవరి 1 తరువాత పుట్టిన విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారిణి క్రీడాకారులు మాత్రమే అర్హులు అన్నారు.

## కాకినాడ జిల్లాలో పెట్రోల్-డీజిల్ మాఫియాపై మెరుపు దాడులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా వ్యాప్తంగా అక్రమంగా వాహనాల నుంచి డీజిల్‌ను సేకరించి, అనుమతులు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్న డీజిల్ మాఫియా స్థావరాలపై కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు ప్రత్యేక దళాలు (స్పెషల్ పార్టీస్ ) మెరుపు దాడులు చేపట్టాయి. గండేపల్లి, తొండంగి మరియు తుని రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగు చోట్ల నిర్వహించిన దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి, మొత్తం 5,100 లీటర్ల డీజిల్ మరియు 3,380 లీటర్ల తారును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న చమురు పదార్థాల మొత్తం మార్కెట్ విలువ సుమారు ?8.48 లక్షలుగా అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో చట్టవిరుద్ధంగా పెట్రోల్ లేదా డీజిల్ నిల్వ, రవాణా లేదా విక్రయం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జి. బిందు మాధవ్, హెచ్చరించారు.

## ఆజాద్ చౌక్ లో సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ ప్రచారం

ప్రజా భూమి రాజమహేంద్రవరం సిటీ :

పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు అన్నారు. జిఎస్టీ 2.ఓ ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక ఆజాద్ చౌక్లోని వ్యాపారులు, ప్రజలకు కూటమి నాయకులతో కలిసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఎద్దేతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ గారు తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తూ ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## నెరవేరిన మరో హామీ..ఆటో డ్రైవర్ల సేవలో

### - ఇది మంచి ప్రభుత్వానికి నిదర్శనం

### - జనసేన పార్టీ సమన్వయ కర్త డా.హరీష్



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఆటో డ్రైవర్ల సేవలో మరో హామీని నెరవేర్చిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కర్త డా.హరీష్ వెల్లడించారు. శనివారం స్థానిక ఆటో డ్రైవర్లతో కలిసి ఆ పథకం లబ్ధిపై ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు పరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అర్హులైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆటో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జయచంద్ర, లక్ష్మణ్, మల్లికార్జున, శ్యామ్, దేవా, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన తిరుమలకు....

### -పాదయాత్ర బృందానికి ఎమ్మెల్యే రూ.40 ఆర్థిక సహాయం, విలువైన మందులు పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం ముదిరెడ్డిపల్లి వాసులు గత కొనేళ్ళుగా తిరుమలకు పాదయాత్రగా వెళు న్నారు. ఇదే సందర్భంలో శనివారం ముదిరెడ్డిపల్లి దండురోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి 220 మంది భక్తులు కాలినడకన తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ, కాలినడకన తిరుమలకు భక్తి భావనతో పాదయాత్రగా వెళ్లడం ఆ భగవంతుడి కృప అని, అది అందరికీ సాధ్యమయ్యేది కాదన్నారు. భక్తి విశ్వాసాలతో జరిగే ఈ యాత్ర ద్వారా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకోవాలన్నారు. కాలినడకన బయలుదేరుతున్నందున శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని, అదేవిధంగా విలువైన మందులను పంపిణీచేశారు. స్వతహాగా శాసనసభ్యులు బాలయ్య బాబు గొప్ప ఆధ్యాత్మిక చింతన కలిగిన మహా భక్తుడని, అందుకే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయం ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముదిరెడ్డిపల్లిలో పనిచేసే ఉపాధ్యాయుడు భాస్కర్ రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డ్రైవ్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి, నాయకులు హరీష్, నాగేంద్ర, కొండప్ప, విజయ్, పాదయాత్ర కన్వీనర్ చంద్ర, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆటో డ్రైవర్లకు రూ.15000 ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమా ర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రహమత్ పురం సర్కిల్ నుండి ఆర్టీఓ కార్యాలయం వరకు చేపట్టిన ఆటో ర్యాలీని టిడిపి నాయకులతో కలిసి చైర్మెన్ రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ తో పాటు టిడిపి నాయకులు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ ఖాతాలో ప్రతి సంవత్సరం రూ.15 వేలు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో 908 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.36 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్లకు సంవత్సరానికి రూ.435.35 కోట్లు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ప్రతిపక్ష నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమని సవాల్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అన్నింటిని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును అందించారు. చెక్కును అందించిన క్షణాల్లోనే ఆటో డ్రైవర్ల ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో సెల్ ఫోన్ లో మెసేజులు చూపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పట్టణంలో ఉన్న జిల్లా రవాణా కార్యాలయాన్ని పుట్టపర్తి కి తరలించడం వల్ల తమ వాహనాలు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలంటే ఇబ్బందిగా మారిందని బాలయ్య చొరవ చూపి, తరలిపోయిన కార్యాలయం తిరిగి తీసుకు రావాలని డ్రైవర్లు బాలయ్య పీఏ కు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండల కన్వీనర్లు రాము, అభిషేక్, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు జయప్ప, చంద్రశేఖర్ యాదవ్, పరిమళ, శ్రీదేవి, డైమండ్ బాబా, సింగల్ విండో అధ్యక్షులు చెన్నమ్మ, నరసింహులు, శంకర్, కూటమి నాయకులు రమేష్ రెడ్డి, నిమ్మకాయల రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు రామాంజనమ్మ, దేమకేతే పల్లి అంజనప్ప, రంగారెడ్డి అర్ఎంఎస్ షఫీవు ల్లా, అమర్నాథ్, నెట్టప్ప, మంగేష్, అజ్మతుల్లా, మోదా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి జాతీయ తపాలా వారోత్సవాలు

### -కాలనీల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

### -తపాలా సూపరింటెండెంట్ విజయ్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జాతీయ తపాలా వారోత్సవాలను ఈ నెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు హిందూపురం తపాలా డివిజన్ కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తపాలా శాఖ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ నమోదు, అప్డేట్ సేవలను అందించడానికి గాను అక్టోబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు డివిజన్ వ్యాప్తంగా ఆధార్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులను వివిధ తపాలా కార్యాలయాలలో హిందూపురం ప్రధాన తపాలా కార్యాలయం, కదిరి ఉప తపాలా కార్యాలయం, బాదిలి ఉపతపాలా కార్యాలయం, ధర్మవరం ప్రధాన తపాలా కార్యాలయం, ధర్మవరం ఆర్ఎస్ తపాలా కార్యాలయం, ప్రశాంతినిలయం ఉప తపాలా కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు నిర్దేశించిన పాఠశాలలు, నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలతో సహా ఎంపిక చేసిన ప్రజా ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రజలు తమ నివాసాలకు సమీపంలోనే ఆధార్ సేవలను సులభంగా పొందవచ్చన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు డివిజన్లోని లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూలు పూలకుంట, హిందూపురం, లోటస్ పబ్లిక్ స్కూల్ కొల్లకుంట, ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ కిరికెర మొబైల్ ఆధార్ క్యాంపులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వారం రోజుల పాటు జరిగే కార్యక్రమంలో పౌరులందరికీ ఆధార్ నమోదు, జనాభా సంబంధిత, బయోమెట్రిక్ అప్డేట్లు, అలాగే తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆధార్ నమోదు సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే, 5 నుండి 7 సంవత్సరాలు, 15 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్లు కూడా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అదనంగా 7 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం చేసే తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ -1 లకు, అప్డేట్ సంబంధిత రుసుంకు ఈ నెల 10వ తేదీ మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. తపాలా శాఖ ఆర్థిక చేరికను ప్రోత్సహించేందుకు తపాలా కార్యాలయం పొదుపు బ్యాంకు ఖాతాలు, పది సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు, మగ పిల్లల కోసం పబ్లిక్ ప్రొవిడెంట్ ఫండ్ ఖాతాలను తెరుచుకొనే వెసులుబాటు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. తపాలా శాఖ సాధారణ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువతకు, ఈ క్యాంపుల ద్వారా అందుబాటులో ఉన్న ఆధార్, ఆర్థిక సేవలను వినియోగించుకుని లబ్ధి పొందాలని ఆయన సూచించారు.

## బ్రెజిల్ ప్రతినిధుల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా కొవ్వూరు డివిజన్ లో పర్యటన

**ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు మరియు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాలు**

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు మరియు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాల కోసం బ్రెజిల్, యు.ఏ.ఈ., మరియు శ్రీలంకకు చెందిన 30 మంది ప్రతిష్ఠాత్మక నిపుణుల బృందం ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు.ఈ పర్యటనను రైతు సాధికార సంస్థ ( ఆర్ వై ఎస్ ఎస్ ) మరియు నౌ భాగస్వాములు ( ఎన్ ఓ డబల్ యు %-% పార్టనర్స్ ) సంయుక్తంగా నిర్వహించారు. నౌ సంస్థ స్థిరమైన మరియు పునరుత్పత్తి వ్యవస్థలను సాధించడానికి కంపెనీలకు మద్దతుగా పనిచేసే వ్యాపారవేత్తల మరియు నిపుణుల గ్లోబల్ అలయన్స్. ఈ సంస్థను జర్మనీకి చెందిన అంతర్జాతీయ వ్యాపారవేత్త వాల్టర్ లింక్ స్థాపించగా, ఆయన ప్రస్తుతం స్థాపక సీఈఓ గా కొనసాగుతున్నారు. ఆయన స్వయంగా ఈ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పర్యటనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు ప్రధాన బృంద సభ్యులు, బ్రెజిల్ మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్, సాండ్రో కూడా పాల్గొన్నారు.

పర్యటనలో భాగంగా ప్రతినిధుల బృందాన్ని రెండు గ్రూపులుగా విభజించారు. ఈ బృందాలు తూర్పు గోదావరి జిల్లాలోని ముక్కమాల మరియు కాపవరం గ్రామాలను సందర్శించి, రైతు సాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ( ఏపీ సీ ఎన్ ఎఫ్ )" వినూత్న నమూనాలు మరియు సామూహిక ఆధారిత విధానాలను పరిశీలించారు.మొదటి బృందం పెరవలి మండలం ముక్కమాల గ్రామంలో రైతులు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. బృంద సభ్యులు అన్నపూర్ణ నాన్ పెస్టిసైడల్ మేనేజ్మెంట్ ( ఎన్ పి ఎం ) షాప్ వద్ద ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రాన్ని సందర్శించారు. అనంతరం ఘన జీవామృతం, కోడిగుడ్డు%-%నిమ్మరసం ద్రావణం తయారీ విధానం, వినియోగం మరియు నిల్వ పద్ధతులపై అవగాహన పొందారు. అలాగే శ్రీ జి. వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న ప్రీ సీడర్‌తో వరి సాగును వీక్షించి, కలుపు నియంత్రణ, కూలీ ఖర్చు తగ్గింపు మరియు సమయపాలన వంటి ప్రయోజనాలపై చర్చించారు. వేసవిలో 30 రకాల విత్తనాలతో చేసిన పీ.ఎం.డీ.ఎస్ పద్ధతి ద్వారా తక్కువ నీటి వినియోగం సాధ్యమవుతుందనే విషయాన్ని తెలుసుకున్నారు. డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా ప్రకృతి ద్రావణాల సమర్థవంతమైన వినియోగం, అలాగే బ్రిక్స్ రీడింగ్ ద్వారా పంట ఆరోగ్యం కొలిచే పద్ధతులను వీక్షించారు. అనంతరం శ్రీ పి. రామకృష్ణ నిర్వహిస్తున్న పామ్ ఆయిల్, వక్క, అరటి సాగు నమూనాలను పరిశీలించి, ఉత్పత్తులకు ఉన్న మార్కెట్ డిమాండ్ గురించి తెలుసుకున్నారు.

రెండవ బృందం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రం మరియు వాటి అమలును పరిశీలించింది. రైతులు క్షేత్ర స్థాయిలో ఆ సూత్రాలను పాటించడం వల్ల వచ్చిన మార్పులు, ఫలితాలు గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దేశీ విత్తనాల పాత్ర, గట్టు విస్తరణ ద్వారా రైతులు పంట వైవిధ్యం పెంచి అదనపు ఆదాయం పొందుతున్న విధానం ప్రతినిధులను ఆకట్టుకుంది. డ్రోన్‌లను వినియోగించి ఎకరానికి కేవలం 12 లీటర్ల ఇన్పుట్లతో రోజుకు 30%-%40 ఎకరాలకు స్ప్రే చేయగల సాంకేతికతను పరిశీలించారు. రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలను సమీకరించి పెట్టుబడిపై మూడు రెట్లు ఆదాయం పొందుతున్న నమూనాను వారు ప్రశంసించారు. తదుపరి శ్రీ సత్యనారాయణ నిర్వహిస్తున్న 13 ఎకరాల హార్టికల్చర్ పాలీక్రాపింగ్ క్షేత్రాన్ని ప్రతినిధులు సందర్శించారు. అక్కడ ప్రకృతి వ్యవసాయ సూత్రాలను క్రమంగా అనుసరించడం, సౌరశక్తి వినియోగం ద్వారా బీడుభీడు నియంత్రణలతో ఆధునిక సాంకేతికతను ప్రయోగించడం, మరియు పంట వైవిధ్యంతో సస్యశ్యామలంగా కనిపిస్తున్న పొలం అదవిని తలపిస్తోందని బృందం ప్రశంసలు తెలిపింది.

# ప్రజాభూమి

## జనరల్ 14

ఆదివారం 5,అక్టోబర్ 2025


## జాతీయస్థాయి ఐటీఐ పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థుల ప్రతిభ

**వివిధ ట్రేడ్ లలో ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించిన 17 మంది విద్యార్థులు**

**ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సత్కారం పొందిన ముగ్గురు విద్యార్థులు**

**జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన మంత్రి లోకేష్**

**ప్రజాభూమిప్రతినిధి,అమరావతి**



విద్యార్థులను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఐటీఐ కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానించడంతో పాటు వారికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక, ఆచరణాత్మక శిక్షణను ప్రభుత్వం అందిస్తోంది. ఫలితంగా మన విద్యార్థులు జాతీయ స్థాయి ఐటీఐ పరీక్షల్లో రాణించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా లాభదాయకమైన ఉపాధి అవకాశాల కోసం పోటీపడేందుకు సదరు శిక్షణ ఎంతగానో దోహదపడుతోంది. కూటమి ప్రభుత్వ కృషి కారణంగా ఆల్ ఇండియా ఐటీఐ పరీక్షల్లో వివిధ ట్రేడ్ లకు సంబంధించి 17 మంది రాష్ట్ర విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంక్ లు సాధించారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా టాపర్ సర్టిఫికెట్లు అందుకున్నారు. శనివారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన 'కౌశల దీక్షాత్ సమరోహ్' వేడుకలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా పి.మధులత(%=డూాజ ుజుజuచీ×జ×ూాచీ%), డి.వందన(%ూాా×చీుజు= +జుచీజు=-ూాా%), ఎస్.యామిని వరలక్ష్మి(%ఔూాణ ఔూా=ఖ ుజుజuచీ×జ×ూాచీ%) సత్కారం పొందారు. నైపుణ్య శిక్షణ పొందిన విద్యార్థులు.. ముఖ్యంగా ట్రేడ్ టెస్ట్ లలో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించేందుకు ఏటా 'కౌశల్ దీక్షాత్ సమరోహ్' వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆల్ ఇండియా ఐటీఐ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. దేశ,విదేశీ కంపెనీలతో కలిసి విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు కృషిచేస్తామని చెప్పారు.

## ఆటో డ్రైవర్ సేవలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ఖాకీ చొక్కాలను ధరించి ఆటో డ్రైవింగ్ చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రాష్ట్రంలో అర్హత ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు నిధులు ఖాతాల్లో జమ**

**పార్వతీపురం మన్యం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన ఆటో డ్రైవర్ సేవలో పథకం**

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున నిధులు జమ**

**ప్రజాభూమి ప్రతినిధి,పార్వతీపురం**



కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం... ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టింది. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరైన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున నిధులు విడుదల చేసిన వారి ఖాతాల్లో జమ చేశామన్నారు.రాష్ట్రంలో 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధి చేకూరింది అన్నారు.సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించి. రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని అన్నారు.అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారని అన్నారు.

**హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి చేకూర్చాం**

ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదని , స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేశారని చెప్పారు. గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని తెలిపారు. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించాలని అన్నారు. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తగ్గిందని అన్నారు.

## ఆటో డ్రైవర్లకు 15000 రూపాయలు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం

**మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు**

**ప్రజా భూమి ప్రతినిధి - చిట్టమూరు**



ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని చిట్టమూరు టిడిపి మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. చిట్టమూరు మండలం నుండి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లు గూడూరు లో ఎమ్మెల్యే సునీల్ కుమార్ నిర్వహించిన కార్యక్రమం లో భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చిన్నరావు, మహేష్ టీడి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.436 కోట్లు జమ

**తూర్పుగోదావరిలో 11,915 మంది డ్రైవర్లకు రూ.17.87 కోట్లు ఆర్థిక సహాయం**

**ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా సంక్షేమం - అభివృద్ధి రెండూ కలిసి నడుస్తున్నాయి**

**కంబాల చెరువు వద్ద నుంచి కళాకేంద్రం వరకు స్వయంగా ఆటో నడిపిన మంత్రి నిమ్మల**

**ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, మేనిఫెస్టోలో లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో ఆటో డ్రైవర్ల సేవలో - జిల్లా స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కంబాల చెరువు వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి కళాకేంద్రం వరకు స్వయంగా ఆటో నడిపడం జరిగింది. కలెక్టర్, మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చెయ్యడం జరిగింది. రాష్ట్ర స్థాయి లో సీఎం పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఆ దిశగా వేలాదిమంది ప్రయాణికు లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం మేనిఫెస్టోలో లేనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనతో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషం గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ. 436 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో అనేక ఆంక్షలు పెట్టి 2,61,000 మంది ఆటో డ్రైవర్లకి 10 వేలు చొప్పున సంవత్సరానికి ?260 కోట్లు ఖర్చు చేస్తే.. ఈనాడు 2, 90,669 మంది ఆటో,క్యాబ్ డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున 436 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాం.గతంలో ఒక చేత్తో పదివేల రూపాయలు ఇస్తూ మరో చేత్తో లక్షల రూపాయలు వసూలు చేసిన పరిస్థితులు ఉన్నాయి. రోడ్లంతా గుంతల మయం కారణంగా ఆ గుంతల రోడ్లలో ప్రయాణించిన ఆటోల మరమ్మత్తులకు సంవత్సరానికి 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు అయ్యేది. ఆటోల మీద వివిధ రూపాలలో అపరాధ రుసుము వేసే పరిస్థితి ఉండేది. గ్రీన్ టాక్స్ 20 వేల రూపాయలకు పెంచి ఆటో డ్రైవర్ల మీద పెద్ద గుది బండ వేశారు. రోడ్డు టాక్స్ అని డీజిల్ పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడం ద్వారా ఆటో డ్రైవర్ల పై విపరీతమైన భారం పడే పరిస్థితిలు ఉండేవి. మద్యం బలహీనతను ఆసరాగా తీసుకొని నాసిరకమైన మద్యాన్ని అధిక ధరలకు అమ్మేవారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఆటోల మీద ఫైన్లు వేయడం లేదు, గ్రీన్ టాక్స్ ను మూడు వేల రూపాయలకు తగ్గించాం, డీజిల్ పెట్రోల్ ధరలను ఒక రూపాయి కూడా పెంచలేదు, మద్యం ధరలు కూడా తగ్గించి ఎవరి మీద భారం పడకుండా చర్యలు చేపడుతున్నాం. సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్నాం. గతంలో పింఛను 200 రూపాయల నుంచి 2వేల రూపాయలకు నారా చంద్రబాబు నాయుడు పెంచారు.2వేల రూపాయల పెన్షన్ను 3 వేలకు గత ఐదు సంవత్సరాలలో పెంచితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4వేల రూపాయలకు పెంచాం. దివ్యాంగ, మెడికల్ పింఛన్లను 6వేల రూపాయలు, 10వేల రూపాయలకు పెంచాం. భారతదేశంలో ఇంత అధిక మొత్తంలో ఏ రాష్ట్రంలో కూడా పింఛన్లు అందించడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే 4వేల , 6వేల 10వేల , 15 వేల రూపాయల చొప్పున వివిధ పింఛన్లను అందిస్తున్నాం. ఇది ఒక కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది.



గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పేరుతో సుమారు 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లో నిరుపేదలకు అన్నం పెడుతున్నాం. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తున్న దానిలో భాగంగా మొదటి విడతగా 70 వేల రూపాయలు ఇప్పటికే అందించాం.తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది అందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. దీపం -2 పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నాం." అని అన్నారు.

## ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

**గత అయిదేళ్ల అరాచకపాలనలో ఆటోడ్రైవర్లను ఇబ్బందుల పాల్జేశారు**

**యువగళంలో ఇచ్చిన హామీ మేరకు ఆటోలపై గ్రీన్ ట్యాక్స్ తగ్గించాం**

**మీ రుణం తీర్చుకునేందుకే ఆటోడ్రైవర్ సేవలో పథకాన్ని ప్రవేశపెట్టాం**

**ఆటోడ్రైవర్ సేవలో కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

గత ఎన్నికల్లో ప్రజలు మాపైన ఒక పవిత్ర బాధ్యత పెట్టారు. గత పాలకులు మీటింగ్ పెడితే పరదాలు, బారికేడ్లు కట్టేవారు. ఈరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాన్యుల మాదిరి మీ ముందుకు వచ్చారు. మీ రుణం తీర్చుకోవడమే మా లక్ష్యం. అహర్నిశలు కష్టపడి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతిహామీ నిలుపుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కారు ఉంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీగారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కారు అద్భుతంగా పనిచేస్తుండటం వల్లే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నాం. ఇది మీ అందరి ప్రభుత్వం... మళ్ళీ వస్తాం... మీ పిల్లల భవిష్యత్తు చూసుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఆటో ఎక్కిన వారిని నవ్వుతూ పలకరించేది ఆటో డ్రైవర్లు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల వరకూ చర్చించేది ఆటోలోనే అని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పోయిన ఐదేళ్లు ఎంత అరాచక పాలన చేశారో చూసాం.. మీ మౌత్ పబ్లిసిటీ దెబ్బకి వై నాట్ 175 కాస్త కేవలం 11 అయ్యింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు డ్రైవర్ గా నటించిన సినిమా డ్రైవర్ రాముడు. మీ అందరి బాలయ్య.. నా ముద్దుల మావయ్య డ్రైవర్ గా నటించిన సినిమా లారీ డ్రైవర్. పవనన్న డ్రైవర్ గా నటించిన సినిమా అత్తారింటికి దారేది. అన్న ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసి చైతన్యరథంపై తిరిగితే ఢిల్లీ గడగడ లాడింది. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఆటో డ్రైవర్ల కష్టాలు బాగా తెలుసు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా ఆటో డ్రైవర్లకు సహాయం అందిస్తూనే ఉన్నారు. వారి కష్టాలు తీర్చేందుకే ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించింది.ఒక ఆటో వెనుక రాసిన కొటేషన్ నాకు బాగా నచ్చింది. "వర్షం ఎలా పడుతుంది అని మీ పిల్లలు అడిగితే..దేవుడు కురిపిస్తాడని చెప్పొద్దు... ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం పడుతుంది అని చెప్పండి.."అనే కొటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ఒక ఆటో డ్రైవరన్న ప్రచారం చేస్తున్నాడు. అందరూ బాగుండాలి...అందులో నేనుండాలి. జరభద్రం భయ్యా..మనమంతా క్షేమంగా ఇంటికి చేరాలి వంటి ఆటో వెనుక కొటేషన్లు లాగానే వారు తమ మంచితనాన్ని చాటుకుంటున్నారు. పెద్దమనసున్న వ్యక్తులు ఆటోడ్రైవర్లు. ఆటోలో బ్యాగు మరిచిపోయి వెళ్లిపోతే....వెతికి మరీ అప్పగిస్తున్నారు. మొబైల్ వదిలిపోతే... తిరిగి ఇస్తున్నారు. విలువైన వస్తువులను పోలీసులకు అప్పగిస్తున్నారు. ఆటో యూనియన్ల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎన్ని సమస్యలున్నా... ఎన్ని కష్టాలున్నా... నవ్వుతూ ప్రయాణీకులను ఆదరిస్తారు ఆటోడ్రైవర్లు. యువగళం పాదయాత్రలో ఆటో డ్రైవర్లతో సమావేశమై వారి సమస్యలు, కష్టాలు తెలుసుకున్నాను. కామన్ మ్యాన్ కార్ ఆటో... వానొస్తే తడవకుండా ఇంటిదగ్గర దింపేది మీరే. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్లలో పాలనలో గుంతలలో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో? ఆటోల రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసిపి హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పవనన్న నేతృత్వంలో రూ.3వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చాము. పాత వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్ రూ.20 వేలను రూ.3 వేలకు తగ్గించాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో స్టాండ్లలో చార్జింగ్ పాయింట్, వాటర్, ఇతర మౌలిక సదుపాయాల కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ విషయాన్ని చంద్రబాబు గారికి చెబితే ఎలాంటి సాయమైనా చేసి హామీద్ ను ఆదుకోవాలని చెప్పారు. సామాన్యుడి కారు ఆటో, వర్షం వస్తే ఇంటికి తీసుకెళ్లేది ఆటో డ్రైవర్లు. పిల్లల్ని భద్రంగా స్కూలుకి తీసుకెళ్లి తెచ్చేది మీరే...అనారోగ్యమైతే అంబులెన్సులా మారి ఆస్పత్రికి తీసుకెళ్లేది ఆటోవాళ్లే. పనికి వెళ్లాలన్నా, ఆఫీసుకు చేరుకోవాలన్నా, బస్సూ, రైలు ప్రయాణాలకు ఫీడర్ వెహికల్ ఆటో మాత్రమే. మీరు ఆటో తోలడం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు. మీ రుణం తీర్చుకునేందుకే ఈ పథకం పేరు %-%ఆటో డ్రైవర్ల సేవలో %-% అని పెట్టాం. కార్మికులు, డ్రైవర్లు భక్తిశ్రద్ధలతో తమ వాహనాలు పూజలు చేసి, ఆనందంగా దసరా పండుగ చేసుకున్నారు. దసరా అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఒక్కో డ్రైవరుకు రూ.15000 ఇస్తున్నాం. సుమారు 3లక్షలమందికిడ్రైవర్లకు ఈ పథకం కింద రూ.436 కోట్లు అందిస్తున్నాం.ఆవకాయ్ పట్టాలన్నా , అంతరిక్షానికి వెళ్లాలన్నా, ఆటో తోలాలి అన్నా మహిళలే. నేను ఈ వేదిక కు వచ్చిన ఆటోను డ్రైవ్ చేసింది మహిళా ఆటో డ్రైవర్ స్వర్ణలత. ఆమె ఇంట్లో కష్టాలు నేను తెలుసుకున్నా. మగవాళ్లకన్నా ఆ అక్కే అద్భుతంగా ఆటోనడిపింది. స్వర్ణలత ఆటోతోలుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇంట్లో ఆమె భర్త సహకరిస్తున్నారు. కలసికట్టుగా కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పిల్లల్ని బాగా చదివించు కుంటున్నారు. కూటమి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఆవిడకు అందాయి. తల్లికి వందనం వచ్చింది, దీపం పథకంలో సిలెండర్లు వచ్చాయి, వారి అత్తగారికి ప్రజాప్రభుత్వంపెన్షన్ ఇస్తుంది. మహిళల్ని గౌరవిస్తేనే సమాజం బాగుపడుతుంది. మహిళలను కించపర్చేపదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి పదాల వాడకూడదు. మహిళలను గౌరవించడంపై ప్రతి ఆటోడ్రైవర్ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో టీడీపీ నాయకుల గుప్పెట్లో మద్యం సిండికేట్

**- కరోనా పరిస్థితులను అవకాశంగా మలుచుకుని కల్తీ మద్యం తయారీ**

**- శానిటైజర్ తయారీ పేరుతో అక్రమంగా స్పిరిట్ కొనుగోలు**

**- ప్రతి మూడు క్వార్టర్ బాటిల్ విక్రయాల్లో ఒకటి కల్తీ బాటిల్**

**- బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు విచ్చలవిడిగా తాగిస్తున్నారు**

**: గడికోట శ్రీకాంత్‌రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి/హైదరాబాద్:** రాష్ట్రంలో టీడీపీ నాయకులు కల్తీ మద్యం డాన్‌లుగా మారి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వైయస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులే పారుతోందని, టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకువెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త మద్యం పాలసీ ముసుగులో విచ్చలవిడిగా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించి, గ్రామగ్రామాన బెల్ట్ షాప్‌లను ఏర్పాటు చేయించి, ఈ కల్తీ మద్యాన్ని వాటి ద్వారా విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. నాణ్యమైన మద్యం పేరుతో సీఎం చంద్రబాబు చెబుతున్నది ఈ కల్తీ మద్యం గురించేనని, ప్రజల ప్రాణాలను బలిపెట్టి, టీడీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. నాణ్యమైన మద్యం సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లక్షలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుదేశం నాయకుల జేబులు నింపడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీకి సహకారం అందిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అండదండలతో టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ తయారు చేసి మందుబాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏకంగా ఒక డిస్టిలరీ యూనిట్ స్థాయిలో రోజుకు 15వేల కేసుల కల్తీ లిక్కర్ తయారు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఈ కేసులో మండల స్థాయి టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడుతోపాటు ఎనిమిది మంది కూలీలను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. కానీ ఈ కల్తీ మద్యం రాకెట్ వెనుక రింగ్ మాస్టర్, సూత్రధారుల పేర్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదు. అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రభుత్వ కీలక నేతను చంద్రబాబు, నారా లోకేష్ లే కాపాడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ప్రతి రెండు జిల్లాలకు ఒక యూనిట్ నెలకొల్పి లిక్కర్ దందా సాగిస్తున్నారు. తాగడానికి మంచినీళ్లు లేని గ్రామాలున్నాయి కానీ, మద్యం సరఫర జరగని గ్రామాలు ఏపీలో లేవు. వేళలతో సంబంధం లేకుండా 24 గంటలూ ఇంటికే మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర అంగళ్లలో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంత ఘోరంగా తయారైందో చెప్పాల్సిన పనిలేదు.. ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కూటమి పాలనలో యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విక్రయాలపై స్పందించాలి. టీడీపీ హయాంలో సుగాలి ప్రీతి హత్య జరిగితే వైయస్సార్‌సీపీ హయాంలో జరిగినట్టు విష ప్రచారం చేసి రాజకీయంగా వాడుకున్నాడు. 34 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆయన చేసిన ప్రచారం కూడా పచ్చి అబద్ధమని అసెంబ్లీలో కూటమి ప్రభుత్వమే స్పష్టం చేసింది. లేనివాటిని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్.. కళ్ల ముందు కల్తీ మద్యం దందా సాగిస్తూ లక్షల మంది ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వైయస్సార్‌సీపీ హయాంలో కల్తీ మద్యం విక్రయాలంటూ కూటమి నాయకులు విషం చిమ్మారు. కానీ కల్తీ లిక్కర్ తాగి ఒక్క మరణం కూడా సంభవించలేదని ఎన్‌సీఆర్‌బీ రిపోర్టులో స్పష్టం చేసింది. దీనిగురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద అక్రమ కేసులు నమోదు చేయడమే కాకుండా సోషల్ మీడియాకి అడ్డుకట్ట వేయాలన్న దుర్బుద్ధితో మంత్రుల కమిటీ వేశారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బురదజల్లిన కూటమి నాయకులు, ఇప్పుడు వారు అధికారంలోకి రాగానే వైయస్సార్‌సీపీ నాయకులు నిజాలు మాట్లాడుతుంటే ఓర్వలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి కల్తీ మద్యం సరఫరా రాకెట్‌కి అడ్డుకట్ట వేయాలి. ప్రతిపక్షంపై దుష్ప్రచారం చేయడం మాని ప్రజల ప్రాణాలను కాపాడాలి. విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపులను తక్షణం మూసేయాలని "గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.